స్థాపితము 1925 రిజిస్టర్ నెం ఎ 92

గోలకొండ పత్రిక

సంపాదకుడు: ఎన్. నరోత్తమరెడ్డి, ఎం.ఏ

సంపుటి: 14 సంచిక: 69 : : హైదరాబాద్, మంగళవారం 14 - 3 - 1961 : : 4 పేజీలు: 7 నయాపైసలు

101325

జన్నారం, మోంతోడా గ్రామాల్లో అగ్ని ప్రమాదాలు

మొత్తము 500 ఇండ్లు పరశురామప్రీతి

హైదరాబాద్, మార్చి 18: గత శుక్రవారమునాడు ఖమ్మంజిల్లా జన్నారం గ్రామములో అగ్నిప్రమాదం సంభవించి 100 ఇండ్లు పరశురామప్రీతి అయ్యాయి. ఒక వంటింట్లో అగ్ని రాజుకొని యీ ప్రమాదానికి కారణమైందట. శనివారమునాడు ఉత్తర విశాఖలోని మోంతోడా గ్రామములో 400 గృహాలు కాలిపోయాయి. ఈ ప్రమాదములో నష్టము 4 లక్షలని అంచనా వేశారు.

చేతివృత్తుల నిమిత్తం మూడో ప్రణాళికలో 8 కోట్లు

ఒరిస్సా, మార్చి 18

మూడో ప్రణాళికలో చేతివృత్తుల అభివృద్ధి నిమిత్తం 8 కోట్లు కేటాయించనట్లు అఖిలభారత చేతివృత్తులబోర్డు ప్రతినిధి శ్రీ టి. వెంకటాచలం చేతివృత్తుల సహకార సంఘాల అభివృద్ధి వ్యవహారాల పశ్చిమమండలగోష్ఠిలో అధ్యక్షోపన్యాసమిస్తూ ప్రకటించారు. చేతివృత్తుల ఉత్పత్తుల మార్కెటింగ్ సౌకర్యానికి ఏర్పాటునకు బోర్డు తగు ప్రోత్సాహమివ్వాలని మూడు రోజులు సాగిన యీ గోష్ఠిలో పలువురు కోరారు.

మరో ఐదేళ్లలో అదనంగా 24 లక్షల టన్నుల ధాన్యోత్పత్తి

అఖిలభారత పశుకుక్కుట ప్రదర్శన సందర్భముగా 12 వ తేదీన ముఖ్యమంత్రి శ్రీ సంజీవయ్య ఉత్తమ పశువులుగా ఎన్నికయిన వాటి యజమానులకు బహుమతులు పంచినప్పటి దృశ్యం.

వివిధ పరిశోధనా పథకాలకై మూడో ప్రణాళికలో 482 లక్షలు

వ్యవసాయ పరిశోధనాకార్యక్రమాలస్థానంగా 20 లక్షలతో రాజేంద్రనగర్ కేంద్రం అభివృద్ధి

అసెంబ్లీలో వ్యవసాయశాఖడిమాండ్లు ప్రవేశపెడ్తూ మంత్రి శ్రీ రామచంద్రారెడ్డి వివరణ

హైదరాబాదు, మార్చి 18

తృతీయ ప్రణాళికాంతానికి 24.04 లక్షల టన్నుల అదనపు ధాన్యోత్పత్తి ఉద్దేశించబడిందనీ తద్వారా ఉత్పత్తి స్థాయిని 94.68 లక్షల టన్నులకు పెంచడం కాగలదనీ నేడు రాష్ట్రశాసనసభలో వ్యవసాయ మంత్రి శ్రీ ఎన్. రామచంద్రారెడ్డి ప్రకటించారు. 1950-51లో ఉత్పత్తి 41.10 లక్షల టన్నులుంటే తృతీయ ప్రణాళికాంతానికి ఉద్దేశించిన ఉత్పత్తి రెట్టింపునకు మించి ఉంటుందని ఆయన పేర్కొన్నారు.

ఆహారధాన్యాల ఉత్పత్తి మాత్రమే కాక తృతీయ ప్రణాళికాంతానికి 1.26 లక్షల టన్నుల చెరకు, 8 లక్షల టన్నుల నూనె విత్తనాలు, 35 వేల బేళ్ళ ప్రత్తి ఉత్పత్తి కూడా అంచనా వేయబడుతున్నదని వ్యవసాయమంత్రి శ్రీ రామచంద్రారెడ్డి తెలియజేశారు. తృతీయ ప్రణాళికలో వ్యవసాయానికై రెండో ప్రణాళికలో కేటాయింపునకు మించి రెట్టింపు అంటే 15.17 కోట్లు కేటాయించబడిందని మంత్రి వివరించారు. 1960-61 లో ప్రకృతి వైపరీత్యాలు ఏర్పడి పంటలు దెబ్బతిన్నప్పటికీ టార్గెట్ అదనపు ఉత్పత్తి 13.43 టన్నులు సాధించబడగలదనే ఆశాభావాన్ని శ్రీ రామచంద్రారెడ్డి వెల్లడించారు.

పరిశోధనా పథకాలు

శ్రీ రామచంద్రారెడ్డి నేడు అసెంబ్లీలో వ్యవసాయశాఖ పద్దు క్రింద రు. 37945000లు వ్యవసాయాభివృద్ధి పరిశోధనా పథకాల కింద రు. 4488000 డిమాండ్లను ప్రవేశపెట్టారు.

వ్యవసాయ పరిశోధనలవిషయము ప్రస్తావించి మంత్రి శ్రీ రామచంద్రారెడ్డి ఇందునిమిత్తం రాష్ట్రప్రభుత్వం తృతీయ ప్రణాళికలో 481.97 లక్షలు కేటాయించి ప్రాధాన్యం యిచ్చిందన్నారు.

రాష్ట్రంలో బియ్యం ప్రధాన వాడకపు ఆహారధాన్యం కనుక 1961-62 లో తెనాలిలో ఒక బియ్యం పరిశోధనా కేంద్రాన్ని రాజేంద్రనగర్‌లో గోధుమ పరిశోధనా కేంద్రాన్ని స్థాపించ తలపెట్టినట్లు మంత్రి తెలిపారు.

వరిలో 80 రకాల అభివృద్ధి విత్తనాలు కనుగొన బడ్డాయనీ మిరెట్ల విషయంలో అంతటి అభివృద్ధి సాధింపబడలేదనీ ఆయన ప్రస్తావించారు.

నట్లు మంత్రి తెలిపారు కూడా అన్ని వ్యవసాయ పరిశోధనలకు రాజేంద్రనగర్ కేంద్రంగా వ్యవహరించగలదని ఆయన ఆశించారు.

రాష్ట్రంలో వ్యవసాయవిశ్వవిద్యాలయం స్థాపనవిషయమై రాష్ట్ర ప్రభుత్వం అప్పుడే వివరాలన్నీ తయారు చేసి ఉంచినట్లాయన అన్నారు.

ఫెర్టిలైజర్ అవసరాలు

కొత్తగూడెంలో, విశాఖపట్నంలో రెండు ఫెర్టిలైజర్ ఫ్యాక్టరీలూ ఏర్పాటైతే రాష్ట్రావసరాలు బాలవరకు తీరుతాయని మంత్రి పేర్కొన్నారు 2.7 లక్షల టన్నుల లైసెన్స్ కంపోస్టును, 500 టన్నుల ముడుగు చెరువును 61-62 లో తయారు చేయించడానికి ప్రభుత్వం తలపెట్టినట్లాయనచెప్పారు.

మిరపతోటలకు పారుదల నీటి సప్లయికన్న నీటి చల్లకపు పద్ధతివల్ల కలిగే లాభాలను పరిశీలించేందుకు ప్రస్తుతపు ఫిల్టర్ పాయింట్ ట్యూబ్ బావులవిధానం పరిశీలించేందుకు తలపెట్టబడినట్లాయన అన్నారు. మూడో ప్రణాళికలో భూసార పరిరక్షణ, గోదాముల సౌకర్యాలు, మొక్కల రక్షణ మున్నగు పనులు కూడా అభివృద్ధి పరచబడగలవని మంత్రి ప్రస్తావించారు.

వ్యవసాయ గ్రాడ్యుయేట్ల అవసరాలను తీర్చుకోడానికి అనువుగా శ్రీ వెంకటేశ్వర విశ్వవిద్యాలయం క్రింద రాష్ట్రములో శివవ్యవసాయకళాశాల ఏర్పాటుకూడా మూడో ప్రణాళికలో ఉద్దేశించబడిందని వ్యవసాయ మంత్రి తెలిపారు.

నేడు యీ పద్దులపై చర్చను శ్రీ ఎ. వెంకటరామరాజు (కమ్యూ) ప్రారంభించారు. శ్రీ ఇ. అయ్యపురెడ్డి (కాం) విజయవాడలోను, రాయలసీమ ప్రాంతంలోను ఇంకా రెండు ఫెర్టిలైజర్ ఫ్యాక్టరీలు అవసరమన్నారు. చర్చ రేపుకూడ సాగుతుంది.

టాంక్ బండ్‌పై ముగ్గురి ఆత్మహత్య

విషంమింగిన ఒక కుటుంబ సభ్యులు

హైదరాబాదు, మార్చి 18

గత శుక్రవారం వాడు హుస్సేన్ సాగర్ టాంక్ బండ్‌పై ఒక కుటుంబానికి చెందిన ముగ్గురు విషంమింగి ఆత్మహత్య చేసుకున్నారు.

ఒక వృద్ధుడు, ఒక స్త్రీ, ఒక యువకుడు విషంమింగిన తరువాత క్రిందపడి బాధతో పొర్లుతూ మూల్గుతున్న పరిస్థితిలో దారిన పోయేవారు చూసి పోలీసులకు తెలిపారు. పోలీసులు వచ్చేసరికే వారు ముగ్గురూ చనిపోయారు.

వారెవరో గుర్తుపట్టబడలేదు, ఆత్మహత్య కారణాలను పోలీసులు డయ్యాపుచేస్తున్నారు.

సౌదీ అరేబియాలో విప్లవ నిరోధానికి నూతన కఠిన శాసనం

అమ్మాన్ (జోర్డాన్), మార్చి 18

రాజ కుటుంబంపై గాని ప్రభుత్వ వ్యవస్థపైగాని కుట్ర చేసే వారెవరైనా సరే మరణశిక్ష లేదా 25 సంవత్సరాల జైలు శిక్ష విధించడానికి అమల్లో నూతన సౌదీ అరేబియాలో నేడొక చట్టం ప్రకటించబడింది. ఈ చట్టం తక్షణమే అమల్లోకి వస్తుంది.

రాష్ట్ర ఆర్థిక వ్యవహారాలను భంగ పరిచిన నేరానికిగాని విదేశాలతో కలిసి ప్రజా ప్రయోజనాల్ని భంగ పరిచిన నేరానికిగాని యీ చట్టం ద్వారా 5 నుండి 10 సంవత్సరాల వరకూ జైలుశిక్ష విధించవచ్చు.

మద్రాసుకు మిగులు జలాల మళ్ళింపు సమస్య

దక్షిణ ప్రాంతీయ మండలం పూనుకుంటే ఒప్పందం కుదరగలదట

మద్రాసు, మార్చి 18

కేరళ, ఆంధ్రప్రదేశ్‌లలోని నదుల నుండి మిగులు జలాలను మద్రాసుకు తరలించే విషయమై దక్షిణ ప్రాంతీయ మండలం కృషివల్ల ఒప్పందం కుదరవచ్చునని నేడు మద్రాసు శాసనసభలో వర్క్స్ శాఖా మంత్రి శ్రీ పి. కక్కన్ అన్నారు. ఈ ఒప్పందాలు కుదిరేందుకు కేంద్రం కూడా సహకరించాలని ఆయన ప్రస్తావించారు.

ఇరిగేషన్ శాఖ డిమాండ్లపై చర్చకు జవాబిస్తూ శ్రీ కక్కన్ దక్షిణ ప్రాంతీయ మండలం యీ సమస్యను గురించి ఆలోచిస్తున్నదన్నారు.

నల్గొండ జిల్లా సర్వేలులోని సర్వోదయాశ్రమంలో 12వ తేదీన గవర్నర్ శ్రీ భీమసేన సచార్ వ్యవసాయ-పారిశ్రామిక శాలనికి ప్రారంభోత్సవం జరిపినప్పటి చిత్రం.

ధరలు పెంచుతున్న చిల్లర వర్తకులు

రాజ్యసభలో కేంద్రార్థిక మంత్రి హెచ్చరిక

న్యూఢిల్లీ, మార్చి 18

కేంద్ర ఆర్థికమంత్రి శ్రీ మొరార్జీ దేశాయ్ నేడు తాను ప్రతిపాదించిన పన్నులను గట్టిగా సమర్థిస్తూ వాటిలో మార్పేమీ చేయకుండా, అదనపు లాభాలపై పన్ను వేయాలని ప్రతిపక్ష సభ్యులు చేసిన సూచనను త్రోసిపుచ్చారు.

నేడు రాజ్యసభలో శ్రీ మొరార్జీ దేశాయి బడ్జెట్ చర్చకు సమాధానమిచ్చారు.

తాను కొన్ని వస్తువులపై పన్ను వేయగా దుకాణదారులు లాభాలను గడించు వుద్దేశముతో ధరలను మిక్కిలి పెంచారని శ్రీ దేశాయి పేర్కొంటూ దుకాణదార్లు ధరను పెంచినట్లయితే బాధ్యుడను తాను కానని సంఘమే వారికి బుద్ధి చెప్పాలనీ ఆ పద్ధతులను అరికట్టుటకు తాను కూడా మార్గాన్వేషణ చేస్తున్నాననీ శ్రీ మొరార్జీ అన్నారు.

ప్రస్తుతము అదనపు లాభాలు యుద్ధకాలములోవలె లేనందున అదనపు లాభాలపై పన్ను వేయుటకు వీలు కాదని, అందువల్ల కొన్ని వస్తువులు దొరకటంలేదని శ్రీ మొరార్జీ చెప్పారు.

దేశములో అభివృద్ధి ప్రణాళికలు కొందరికి క్రమే లాభము కలిగించాయను వారను కేంద్ర ఆర్థిక మంత్రి ఖండిస్తూ కామెర్ల రోగులకు లోకమంతా పచ్చగా కనిపిస్తుందన్న సామెతను ప్రస్తావించారు. పాడిక వాదులకు తప్ప ప్రణాళికా లాభాలు అందరికీ క్రమంగా కలుగకున్నా దేశం పురోగమిస్తుందని తెలియకపోదు అని అన్నారు. భారత దేశాభివృద్ధి అనుకున్న దానికంటె అధికంగానే వుందని రష్యా ప్రధాని కృశ్చేవ్ ఒకసారి పేర్కొని ఉన్నారనీ విమర్శలుచేసే కమ్యూనిస్టు సభ్యులు తమ గురువునుండైనా నా పాఠము నేర్చుకోలేదు అనీ శ్రీ దేశాయి చమత్కరించారు.

రైల్వే శాఖ డిమాండ్లకు లోకసభామోదం

రు 1,091.84 కోట్ల రైల్వే శాఖ డిమాండ్లకు నేడు లోకసభ ఆమోదం తెలిపింది. నేటి సమావేశం అంతమగుటకు ముందు రైల్వేమంత్రి శ్రీ జగ్జీవన్ రాం ఆర్థ్రోప్రియేషన్ బిల్లును ప్రవేశపెట్టారు. ఇది సభచే ముందు ముందు పరిశీలింపబడగలదు.

అంతకుముందు జరిగిన చర్చలో రవాణా సౌకర్యాల భారత కార్యదర్శిగా రైల్వే మంత్రి మిక్కిలి విమర్శింపబడ్డారు. రైల్వే ఉపమంత్రి శ్రీ ఎస్. వి. రామస్వామి 3700 పెట్టె ఆకారములో నుండు వాగన్లను అదనముగా వుత్పత్తి చేయుటకు 4 రైల్వే వర్క్‌షాప్‌లను కోరుట జరిగిందని. యీవాగను 55 టన్నుల బొగ్గును నింపుటకు వీలు కలిగివుంటాయని ప్రకటించారు. సాధారణ వాగన్‌లో దీనిలో సగము పరిమాణముకే నింపుటకు వీలుంటుంది.

రైల్వేశాఖ లోటులేమి, మధ్యగ్రవాణా పథకాన్ని అమలు జరుపుటలో మంత్రిత్వము విఫలమైన కారణాలను పరిశీలించుటకు ఒక పార్లమెంటరీ కమిషన్‌ను వేయాలని శ్రీ హెచ్. సి. మాథుర్ (కాం) కోరారు. రైల్వే విస్తరణలో లోటుపాట్లను ప్రపంచ బ్యాంకు మిషన్ తమగోనమన్నట్లు ఒక పత్రికలో ప్రచురితమైన వార్తను ప్రస్తావించి ఆ పని పార్లమెంటుది కాని ప్రపంచ బ్యాంకుది కాన్నారు ఆయన.

ప్రపంచ బ్యాంకు ప్రతినిధి నర్గిసు రాక ఉద్దేశమును గూర్చి సభ్యులు అపార్థం చేసుకున్నాడు. ప్రపంచ బ్యాంకు భారత రైల్వేలకు యిచ్చిన డబ్బు యేవిధంగా ఖర్చు పెట్టుబడు

నాలుగవ పేజీ చూడుడు

అసెంబ్లీ ప్రశ్నోత్తరాలు:

రాష్ట్ర ఖాదీబోర్డుకు కోటి రూపాయల కేటాయింపు

టాగూరు రచనల తెనుగు అనువాదాల ప్రచురణకు కేంద్ర అకాడమీ పూనిక

హైదరాబాద్ మార్చి 18

రాష్ట్ర ఖాదీ పరిశ్రమల బోర్డుకు అఖిలభారత ఖాదీ కమిషన్ రూ. 1,18,93,740లు తాత్కాలికంగా కేటాయించిందని రాష్ట్ర శాసనసభ ప్రశ్నోత్తరాల సమయంలో లఘు పరిశ్రమల మంత్రి శ్రీ కొండా లక్ష్మణ్ శ్రీ వెల్లంకి విశ్వేశ్వరరావు ప్రశ్నకు యిచ్చిన జవాబులో పేర్కొన్నారు.

జిల్లాల వారీగా కేటాయింపులు జరుగలేదని కేంద్ర ప్రభుత్వం అఖిలభారత ఖాదీ పరిశ్రమల సంస్థకు ఇచ్చే నిధర మొత్తాలనుబట్టి కేంద్ర సంస్థ శాఖలకు సాధారణంగా యివ్వటం జరుగుతుందని ఆయన వివరించారు.

సంధ్యాల పారిశ్రామికవాడ

సంధ్యాలలో పారిశ్రామిక వాడ నిర్మించే కార్యక్రమం ప్రారంభించబడిందని, దీనిలో "ఎఫ్. జి." టైపులో యూనిట్లు నిర్మించబడ్డాయని అవి అన్నీ లఘుపరిశ్రమలు నడిపే పారిశ్రామికులకు కేటాయించబడినవని వాటిని వారు ఆక్రమించుకొని వున్నారని ఆయన తెలుపుతూ వాటిలో కొన్ని సాంకేతిక విద్యాశాఖచే నిర్వహించబడుతున్న పాలిటెక్నిక్ సంస్థకు తాత్కాలికంగా అద్దెకివ్వటం జరిగిందని శ్రీ పి. రాజగోపాల నాయుడు అడిగిన మరో ప్రశ్నకు యిచ్చిన సమాధానంలో తెలియచేశారు.

కలెక్టరాఫీసుల్లో వెనుకబడిన తరగతుల వారు

రాష్ట్రంలోని వివిధ జిల్లాలకు చెందిన కలెక్టర్ల కార్యాలయాల్లోని యు. డి సి ఎల్. డి సి. లలో వెనుకబడిన తరగతులవారికి తగినంత ప్రాతినిధ్యం యివ్వాలనే ప్రతిపాదన యేదైనా వున్నదా అని శ్రీ నంబూరి శ్రీనివాసరావు అడిగిన ప్రశ్నకు ముఖ్యమంత్రి స్థానే ఉపముఖ్యమంత్రి ఇచ్చిన జవాబులో అలాంటి దేమీ లేదన్నారు.

సర్వీసు యీనాము భూములను కొనుక్కొన్న వారికి వాటిని ప్రభుత్వం స్వాధీనం చేసుకొన్న తర్వాత భూముల పట్టాయివ్వాలనే ఆలోచన ప్రభుత్వ దృష్టిలో లేదని ఉపముఖ్యమంత్రి శ్రీ జి. నాగేశ్వరరావు ప్రశ్నకు బదులు చెప్పారు.

తన ప్రాంతంలో ఆంగ్లభాష విద్యాస్థాయిని సమీక్ష చేయుటకు ఉస్మానియా విశ్వ విద్యాలయం విస్తరణ సర్వీసు శాఖను నియమించలేదని విద్యామంత్రి శ్రీ ఎస్. బి. వి. పట్టాభి రామారావు శ్రీ ఎస్. రెడ్డి ప్రశ్నకు చెప్పిన సమాధానంలో వెల్లడించారు.

టాగూరు రచనలు

అదే సభ్యుడడిగిన మరో ప్రశ్నకు విద్యామంత్రి యిచ్చిన జవాబులో కేంద్ర సాహిత్య అకాడమీ శ్రీ టాగూర్ రచనల తెలుగు అనువాదాలను గ్రంథరూపంలోకి తెచ్చే బాధ్యతను తీసుకొని కృషి చేస్తున్నందున ఆ రచనలో ముఖ్యమైనవాటిని ప్రచురించాలన్న ప్రతిపాదన విరమించబడిందని చెప్పారు.

పంచాయతీ సమితి కార్యాలయాన్ని నాగర్‌కర్నూల్ నుంచి బిజనపల్లికి తరలించేందుకు సమితి సభ్యులు తీసుకొన్న యేకగ్రీవ నిర్ణయం దృష్ట్యా కార్యాలయం తరలింపున కై ప్రభుత్వం ఉత్తర్వులిచ్చిందని ప్రణాళిక మంత్రి శ్రీ పి. మహేంద్రనాథ్‌కు తెలియజేశారు.

రాష్ట్రంలోని మార్కెటింగ్ సంస్థలు ఉత్పత్తులకు ఋణాలిచ్చే కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నాయని. మార్కెటింగు లావాదేవీలను కొన్ని పరిమితులలో నిర్వహించాయని రాష్ట్ర సహకార, దేవాదాయ ధర్మాదాయాల శాఖల మంత్రి శ్రీ కల్లూరి చంద్రమౌళి, శ్రీ యం. బాగారెడ్డి అడిగిన ప్రశ్నకు యిచ్చిన సమాధానంలో పేర్కొన్నారు. గతఅక్టోబరు 1వ తేదీ నుండి మార్కెటింగ్ సంస్థల ద్వారా అగ్రిమెంటులమీద సంతకాలు పెట్టిన అన్ని దరఖాస్తుదార్లకు ఋణ పరపతి సౌకర్యాలు లభింపజేసే పథకాన్ని ప్రభుత్వం అమలుపరుస్తున్నదని వాని ఫలితాలను గమనించటం జరుగుచున్నదని ఆయన చెప్పారు.

శీతల గృహాలు

రెండవ పంచవర్ష ప్రణాళిక కాలములో వస్తువులు చెడిపోకుండా స్టాకు చేసేందుకు శీతల గృహాలను నిర్మించే ప్రతిపాదన యేమీ లేదనిసహకారశాఖ మంత్రి చెప్పారు.

సంగారెడ్డిలోని సహకార సంస్థల డిప్యూటీ రిజిస్ట్రార్, శీతల గృహాలికి సంబంధించిన ఒక ప్రతిపాదనను, క్రిందటి నెలలో రాష్ట్ర సహకార సంస్థల రిజిస్ట్రార్‌కు పంపారని ఆ ప్రతిపాదనలో జహీరాబాదు ఉర్లగడ్డ ఉత్పత్తి

(4 వ పేజీ చూడుడు)

ఈ సంవత్సరం వరి పంటలో 22 శాతం తగ్గుదల

వర్షములు క్రమంగా లేకుండుటయే ముఖ్య కారణమట

హైదరాబాదు, మార్చి 18

1960 నవంబర్ మాసాంతమునకు ఆంధ్ర ప్రదేశ్‌లో 5,688,800 ఎకరములు వరిసాగు చేయబడింది. అంతకు క్రితం సంవత్సరం 6,107,500 ఎకరములు సాగుచేయబడియుండెను. గత 5 సంవత్సరాలందు సరాసరి సంవత్సరమునకు 5,850,500 ఎకరములు వరి సాగు జరిగింది. అంటే యీసంవత్సరం సాగు క్రితం సంవత్సరమునకన్నా 7 శాతము గత 5 సంవత్సరాల సరాసరికన్నా 8 శాతం తగ్గినదన్నమాట.

ఈ సంవత్సరం సమయానికి వర్షాలు లేక ఆలస్యముగా సాగు జరిగినందున పెద్దకు జిల్లాలందు పంట సంతృప్తికరంగా లేదు. సమయానికి వర్షపాతంలేనందువల్ల ఖమ్మం, మెదక్, కర్నూలు, గుంటూరు, తూర్పు గోదావరి, కృష్ణ, నెల్లూరు, కడప, మహబూబ్‌నగర్, విశాఖపట్టణం, కరీంనగర్ జిల్లాలందు ఆలస్యముగా నాట్లు వేయుట జరిగింది వర్షము క్రమంగాలేనందున ఖమ్మం, నల్గొండ, మెదక్, కరీంనగర్, విశాఖపట్నం, తూర్పు గోదావరి జిల్లాలు ఎగువ ప్రాంత తాలుకాలు, నెల్లూరు, చిత్తూరు, కర్నూలు జిల్లాలందలి కొంత భాగము నందలి పంట చాలా దెబ్బతిన్నది. నెల్లూరు జిల్లాలో కాడతెగులువలన, నెల్లూరు, కృష్ణా, కరీంనగర్ జిల్లాలలో ఆకు తెగులు వల్ల పంటకు నష్టంకలిగింది.

ఈ సంవత్సరం వరిఉత్పత్తి 2,197,400 టన్నులని అంచనా వేయబడింది. క్రితం సంవత్సరం 2,808,600 టన్నుల ధాన్యము వుత్పత్తి అయినది. గత 5 సంవత్సరాలందు సరాసరి ఉత్పత్తి 2,786,800. అంటే యీ సంవత్సరం పంట క్రితం సంవత్సరమునకన్నా 22 శాతము, గత 5 సంవత్సరాల సరాసరికన్నా 21 శాతం తగ్గిది. 1930 జూలై, ఆగస్టు మాసాలందు విపరీత ఋతు ప్రభావమే యీ తగ్గుదలకు ముఖ్యకారణము.

సమితులు, పరిషత్తులకు ఇతోధిక బాధ్యతలు, అధికారాలు

బల్వంతరాయ్ మెహతా కమిటీ విచారణ నివేదిక ఆధారంగా అమలు: అసెంబ్లీలో మంత్రి శ్రీ పి. రంగారెడ్డి వెల్లడి

హైదరాబాద్, మార్చి 18

అధికార వికేంద్రీకరణ విధానాన్ని సిఫారసుచేసి శ్రీ బల్వంతరాయ్ మెహతా (ఎం. పి.) నాయకత్వాననే యీ వికేంద్రీకరణ పథకము అమలును గురించిన విచారణ జరిపింపబడుతుందనీ ఆవిచారణ నివేదిక ఆధారముగా జిల్లాపరిషత్తులు, పంచాయత్ సమితులకు వీలున్నంతవరకు బాధ్యతలు అధికారాలు ఎక్కువ చేయబడగలవనీ నేడు ప్రణాళికామంత్రి శ్రీ పి. రంగారెడ్డి శాసనసభలో అన్నారు.

శ్రీ పి. రంగారెడ్డి తన శాఖ పద్దులపై జరిగిన చర్చకు జవాబిస్తూ దేశములో ప్రజాస్వామ్యం సుదృఢముగా పాదుకోవాలంటే గ్రామ పంచాయతులు, పంచాయత్ సమితులు, జిల్లాపరిషత్తులు మూలకందాలని ప్రభుత్వం నమ్ముతున్నదన్నారు.

సమాజాభివృద్ధిప్రాజెక్టులు, జాతీయ విస్తరణ సర్వీసులు, స్థానికాభివృద్ధి పనులక్రింద 5.34 కోట్ల పైబడి, స్థానిక పరిపాలన క్రింద 69.3 లక్షలకు పద్దులను నేడు శాసన సభ ఆమోదించింది. శోత తీర్మానాలన్నీ వీగిపోయాయి.

శ్రీ రంగారెడ్డి జిల్లా పరిషత్తులు పంచాయతి సమితులు పనిచేసిన విధానాన్ని సమీక్షిస్తూ అక్కడక్కడ కొన్ని లోపాలున్నప్పటికీ మొత్తానికి వికేంద్రీకరణ విధానం విజయవంతముగానే నడుస్తున్నదన్నారు. లోపాలను గత 15 మాసాల అనుభవాన్ని బట్టి సరిదిద్దుకోవచ్చునన్నారు. అధికార వికేంద్రీకరణ పథకం విజయవంతము కావడానికి అభివృద్ధి కమిషనర్, ఇతర ప్లానింగ్ శాఖాధికారులు కావించిన కృషి కాయనఅభినందించారు. ఏమైనా యీ పథకం కేవలం ప్రజాసహకారముతో కూడినదని కాకున్న ప్రజల దృక్పథంలో మార్పు కావాలనీ అది అకస్మాత్తుగా సాధ్యం కాదు కాబట్టి యీ మధ్య వ్యవధిలో కొన్ని లోటుపాట్లు తప్పవనీ మంత్రి శ్రీ రంగారెడ్డి అన్నారు. ప్రజాసహకారాన్ని పొందేందుకు ప్రజల్లో చైతన్యవంతుల్ని చేసే బాధ్యత ఎన్నికైన ప్రజాప్రతినిధులపై ఉంటుందన్నారు.

పరిషత్తులు, సమితులు ధన పరంగా కేంద్ర ప్రభుత్వము మీద ఆధారపడకుండా అభివృద్ధి పన్నులు వసూలు చేసుకొనే అవకాశము చట్టములో ఉందని మంత్రి సూచించారు. రిజర్వు బ్యాంకు అడ్వాన్సుల కోసము ఎదురు చూడకుండా అవసరాలకు అదుకోడానికై ప్రజల్లో పొదుపు ధనాన్ని సహకార సంఘాల్లో ఉంచే అలవాటును సమితులు కల్పించాలని ఆయన కోరారు.

గ్రామ పంచాయతుల ఎన్నికలకు రహస్య బ్యాలట్ పద్ధతిని ప్రభుత్వము ప్రవేశపెడుతుందనీ, 61-62 లో పరిపాలనా వ్యవహారాలందు సమితుల అధ్యక్షులకు శిక్షణ నిచ్చే రెండు సంస్థల ఏర్పాటుకు తలపెట్టబడుతున్నదనీ కూడా శ్రీ రంగారెడ్డి చెప్పారు

ప్రజలకు శుభవార్త!

సమస్త నేత్ర రోగములకు అనగా కండ్లు ఎరుపు, మంట, నీరు కారుట, పువ్వు, దూరము లేక దగ్గరచూపు తగ్గుట మొ॥ వ్యాధులకు హైదరాబాద్ స్టేట్ ప్రఖ్యాత కంటి వైద్యులు డా॥ ఎ. ఖాన్ గారిని ఇప్పుడు వారి నూతన ప్రదర్శనశాల జనతా ఆప్టిషియన్స్ యందు సంప్రదించండి. దీనికి మే 1 వ తేదీ 1954 న ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ గౌ॥ వైద్య శాఖా మంత్రిగారిచే ప్రారంభోత్సవము చేయబడెను. సరియైన విలాసము జ్ఞాపకముంచుకొనుడు.

హెడ్డాఫీసు:

జనతా ఆప్టిషియన్స్

ఇక్కడ డాక్టర్ లుఖ్మాన్ గారు ప్రత్యేకించి పరీక్షించెదరు. (మురళీధర్ బాగ్ సమీపాన, న్యూ వసంత్ విహార్ ఎదుట) నిజాంపహిరోడ్ హైదరాబాద్.

గమనిక: మా ప్రదర్శనశాలకు వచ్చునప్పుడు డాక్టర్ లుఖ్మాన్ అను బోర్డును చూచి రాగలరు

నాగాప్రాంత తాత్కాలిక పాలక వర్గం

షిల్లాంగ్, మార్చి 18

ఫిబ్రవరి 18 న కోహిమాలో తాత్కాలికంగా ప్రారంభింపబడిన నాగా ప్రాంత పాలక సంఘము మార్చి 18వ షిల్లాంగ్ రాజ్‌భవన్‌లో ప్రమాణ స్వీకారం చేయనున్నట్లు ఇంతటికి సమాచారమందింది. గవర్నర్ శ్రీ వగేశ్ ప్రమాణ స్వీకారం చేయిస్తారు. శ్రీ శిలుజా వాయక త్వావ శ్రీయుతులు ఎ.సోకి, హియోషి జేమా, చిటెన్ జాయిర్, ఆక్ఖాంగ్ అను నలుగురు సభ్యులతో యీ పాలక వర్గము యేర్పాటు చేయబడింది.

రాజకీయ ఖైదీల విడుదల

నాగా విప్లవకారులు ఆయుధాలతో స్వాతంత్ర్యోద్యమము సాగించిన సందర్భంగా నేర నిరోధక చట్టం క్రింద నిర్బంధింపబడిన నాగా వాయకుడు ఫిజో సోదరుడు శ్రీ కెవిఎలి, శ్రీ శాలిపాము జారి ఎన్నెడ్ పబ్లిక్‌లను రెండు సంవత్సరముల తర్వాత యీ మధ్యనే నాగా ప్రాంత ప్రభుత్వం విడుదల చేసినట్లు తెలిసింది.

రు. 4.5 కోట్ల కార్బైండు ప్లాంటు

మంత్రి శ్రీ మనూభాయి షాచే బొంబాయిలో ప్రారంభోత్సవం

బొంబాయి, మార్చి 18

ఈ పారిశ్రామిక శాఖ వృద్ధి కైగానే ఆధిక, సాంకేతిక సహాయాల విషయంలో భారత ప్రభుత్వం విశాల దృక్పథం కలిగి యున్నదని మొన్న బొంబాయిలో కేంద్ర పరిశ్రమల మంత్రి శ్రీ మనూభాయి షా అన్నారు.

బొంబాయి పరిసరములందు ట్రాంబేలో భారత – అమెరికా కేంద్రాలు కలిసి నిర్మించిన రు. 4.5 కోట్ల కేంద్రీ కార్బైండు (ఇండియా) లిమిటెడ్ ప్లాంటుకు మంత్రి ప్రారంభోత్సవము జరిపారు.

ఈ ప్లాంటు రు. 2.5 కోట్ల విలువ గల ప్లాస్టిక్ పరిశ్రమ కవసరమగు రసాయన పదార్థాలను పాలిథిలిన్‌ను పాలీనా ఉత్పత్తిచేసి ప్రతి సంవత్సరం రు. 2 కోట్ల విదేశీ ద్రవ్యమును మిగుల్చుతుంది.

కంపెనీ నిర్వాహక డైరెక్టరు శ్రీ కె. ఆర్. గల్వాలీ స్వాగతోపన్యాసమిస్తూ ప్లాస్టిక్ పరిశ్రమ కవసరమగు వివిధ రసాయనిక పదార్థాల ఉత్పత్తిని విస్తృతం చేయుటకు కంపెనీ యింతవరకే ప్రారంభించిందని, యీ విస్తృతి వ్యయం దాదాపు రు. 10 కోట్లు కాగలదని చెప్పారు.

అమెరికా కేంద్ర కార్బైడ్స్ ఉపాధ్యక్షులు శ్రీ కెన్నత్ రస్ ఉన్నమిస్తూ కంపెనీ 25 దేశాలలో 50 యూనిట్లను స్థాపించిందని, భారత దేశంలోవలె యే ప్రభుత్వం కూడ సహాయపడలేదని అన్నారు.

ప్లాస్టిక్ రంగంలో తన కంపెనీ సాధించిన అభివృద్ధి, పరిశోధన, సాంకేతికాభివృద్ధులను భారత దేశమునకు అందజేయుటను తానాశిస్తున్నట్లు శ్రీ రస్ తెలిపారు.

శ్రీ కె. రామారావు మృతికి వర్కింగ్ జర్నలిస్టుల సంతాపం

హైదరాబాద్, మార్చి 18

ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్టుల యూనియన్ కార్యాలయములో నిన్న సాయంత్రము ప్రఖ్యాత జర్నలిస్టు శ్రీ కోటంరాజు రామారావు మృతిపట్ల సంతాపసభ జరుపబడింది. అఖిల భారత స్థాయిని ఒక స్మారక చిహ్నం నెలకొల్పబడాలని కూడా సంతాప తీర్మానంలో సూచింపబడింది. మాజీ మంత్రి శ్రీ తెన్నేటి విశ్వనాథం ప్రసంగించారు. రాజమండ్రిలో కూడా జర్నలిస్టులు సమావేశమై సంతాప తీర్మానం చేశారు.

శార్వరి సం॥ ఫాల్గుణ బ॥ ద్వాదశి ఉ. 9-20 త్రయోదశి తె 6-16 శ్రవణం ఉ. 8-13 ధనిష్ఠ తె. 5-54 ప. వ. 11-50 మొ॥ 1-17 వరకు (శాలివాహన శకము: 23-12-1882) 14-3-1961 మంగళవారము

"ఇతఁ డెట్టిఁడైన నేమగు
నతనికి సఖుఁడట్టె ఒకమహా
త్తర సంఖ్యంబితనిం బాత్ర
ముఁ జేయ దెయితనికిఁ
దృప్తి యగునట్టు లిత్తు
ధనంబుల్."

— భారతము (శాంతి)

గోలకొండ పత్రిక

ఫోన్ నెం. 35280

14 మార్చి 1961

మంగళవారము

రాష్ట్ర కాంగ్రెస్‌లో సామరస్య సాధన

ప్రజా స్వామ్యంలో రాజకీయ పార్టీల ప్రాధాన్యము అల్పమైనదికాదు. అందులో పాలకపక్షంబాధ్యతలు మరీ గురుతరమైనవి. అధికార పార్టీలోఉండే ఐక్యత క్రమశిక్షణ మొదలగు ఉత్తమ గుణాలు పరిపాలనా యంత్రాంగం మరియు ప్రజలను సక్రమ మార్గంలో నడిపించడానికి, దేశాభివృద్ధికృషిలో అన్నిశక్తులను ఏకీకృతము చేసి సంక్షేమాన్ని శీఘ్రగతినసాధించడానికి దోహదమవగలవు.

దేశం స్వాతంత్ర్యం పొందిన దాదిగా కాంగ్రెసుపార్టీ అధికారాన్ని చేపట్టి, సమర్థవంతముగా ప్రథమ, ద్వితీయ పంచవర్ష ప్రణాళికల పూర్తిచేయగలిగింది. వాని లక్ష్యాల గూడా తగురీతిని సాధించగలిగింది. యిప్పుడు మూడవ ప్రణాళికాచరణకు ఉపక్రమించబోతున్నాం. అభివృద్ధి సాధనలో ఒక్కొక సోపానము ఎక్కుతున్నకొద్దీ ఎక్కువ పట్టుదల, గట్టికృషి అవసరమవుతాయి, అప్పుడే మన లక్ష్యాన్ని చేరుకోగలం.

పరిపాలనా భారాన్ని నిర్వహించడం దేశాన్ని ముందుకు నడపడం అంత తేలికయిన పని కాదు. ప్రతి పక్ష స్థానాలలో కూర్చుని విమర్శల ఎన్నయినా చేయవచ్చును; ఆదర్శాలను వల్లెవేయవచ్చును, గంభీర ప్రసంగాల చేయవచ్చును; కావడి భారం మోసేవానికే తెలుస్తుందన్నట్టు ప్రజల ఉత్సాహాన్ని సమీకరించి నిర్మాణాత్మకంగా ముందడుగు వేయించడం అంతగా సుకరమైనదికాదు.

పూర్వానికీ, నేటికీ మన లక్ష్యాలు, ఆశయాలుమారాయి. నూతన పరిస్థితులలో కాలంతో పాటు మనం పరివర్తన చెందడం మిగతా దేశాలు, ప్రపంచ ప్రజలతోపాటు మనమూ అభివృద్ధిని పూరించుకొనడం అవసరం. కాంగ్రెసుపార్టీ దేశంలోకల్లా పెద్దదైన పార్టీ కావున మిగతా పార్టీలలో వలెనే అభిప్రాయభేదాలు, పొరుపులు దీనిలో రావడము సహజం. ఒకవిధంగాచెప్పాలంటే ఏ సంస్థలోనైనా అంతర్గతంగా కాన్పించే సిద్ధాంత లేక తాత్విక సంబంధమైన భేదాలు ఆరోగ్యకరమైన లక్షణాలు, చైతన్యానికి నిదర్శనలు. అయితే ఈ పొరుపులు ఏదైనాఒకఅంశాన్ని లేక సమస్యను చర్చించుకోవడంలోను, స్వేచ్ఛగా అభిప్రాయాల వెల్లడించుకొని ఒక నిర్ణయానికి వచ్చేంతవరకు మాత్రమే పరిమితమై ఉండాలి. తర్వాత అంతా కలసికట్టుగా పనిచేయాలి. ఇదే ప్రజాస్వామ్య పక్షాల ప్రధాన లక్షణం.

ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్‌లో కొంత కాలముగా విభేదాలు రాజుకుంటూ వచ్చాయి. ఈ గోరంతవిభేదాలను కొండంతగా చేసి చిత్రించడం, గాలిమేడలను నిర్మించుకోవడం గూడా జరిగింది. కొసకివి శాసనసభా వేదికపై బహిరంగ విమర్శలకు దారితీశాయి. ఇట్టిఅవాంఛనీయమైన పరిస్థితి రాష్ట్ర సంక్షేమాన్ని కాంగ్రెస్ పార్టీ శ్రేయస్సును కోరే ప్రతి ఒక్కరికీ బాధను కలిగించినదని చెప్పడం అతిశయోక్తి కాజాలదు. ఇప్పుడు ఈ విభేదాలు సమసి పోయినవని, సామరస్యంతో పనిచేయడమే ముందు కర్తవ్యమని వాయకులు ప్రకటించినటుల పత్రికలలో వెలువడిన వార్తలు హర్షింపదగినవిగా ఉన్నాయి.

కాంగ్రెస్ పార్టీలోని ఐక్యత కలసికట్టుతనమే ప్రజాభ్యుదయానికి రక్షవంటిది. రాష్ట్ర కాంగ్రెస్‌లోని ఇరు వర్గాలలో సామరస్యం సాధింపబడటం వలన రాష్ట్ర రాజకీయాలలో ఆరోగ్యకరమైన వాతావరణం ఏర్పడగలదని నిస్సందేహముగా చెప్పవచ్చును. జాతీయంగా, అంతర్జాతీయంగా వివిధ పరిణామాలకు లోనవుతూ తీవ్రమైనపరివర్తనను పొందుతున్న ఈ రోజులలో ప్రజల శ్రేయస్సు దేశశ్రేయస్సు అత్యంత ప్రధానమైనవి. కాని పార్టీలోని అంతర్గత విభేదాలు కక్షలుకావు. కాంగ్రెస్ వారులు ఈ విషయాన్ని గుర్తింపగలిగారని, సాధింపబడిన ఐక్యతపై పైపూతలవంటిది కాక, శాశ్వతమైనదేనని ఆచరణలోచూపవలసి ఉన్నది.

రాబోవు జనరల్ ఎన్నికలు ఎక్కువ దూరములోలేవు. ప్రజాసహకారాన్ని రాబట్టుటకై ఇప్పటినుండే కలసికట్టుగా పని చేయవలయును. రాష్ట్రకాంగ్రెసులో సాధింపబడిన ఈ సామరస్యం సంస్థ చరిత్రలో నూతన అధ్యాయాన్ని సృష్టించగలదని ఆశిస్తున్నాము.

కామన్వెల్తు: దక్షిణాఫ్రికా రిపబ్లిక్ స్థాయి

తీవ్రసమస్యపైవివిధప్రధానులతో మాక్మిలన్ చర్చలు

లండన్, మార్చి 18

దక్షిణాఫ్రికా మే 31న రిపబ్లిక్ అయినతరువాతకూడాకామన్వెల్తులో కొనసాగాలా లేదా అన్న విషయమై నేటినమావేశంలో 12 కామన్వెల్తు సభ్యదేశాల ప్రధానులూ నిర్ణయించనున్నారు. ఈ తీవ్రసమస్యపై బ్రిటిష్ ప్రధాని హెరాల్డు మాక్మిలన్ నేడు దక్షిణాఫ్రికా, భారత, ఆస్ట్రేలియా, నైజీరియా ప్రధానులతోచర్చించారు. దక్షిణాఫ్రికాను కామన్వెల్తులో ఉండనిస్తే ఘానా వైదొలుగుతుందన్న వార్తలపై యీచర్చలు కేంద్రీకృతమైనాయి.

నేడు కార్మిక పక్షం ఎం.పిలు తాము సంతకాలు చేసిన ఒకలేఖను మాక్మిలన్‌కు అందజేశారు. అందులో కామన్వెల్తునుండి దక్షిణాఫ్రికా రిపబ్లిక్‌ను తొలగించాలనికోరబడింది.

జపాన్ బొగ్గుగని భద్రతాధికారిఆత్మహత్య

టోకియో, మార్చి 18

గత గురువారంనాడు జపాన్‌లోని కామికియోబొగ్గుగనిలో అగ్నిప్రమాదం సంభవించి 71 మంది గని కార్మికులు చనిపోయిన సంఘటన సందర్భంగా ఆగని భద్రతా వ్యవహారాల డిప్యూటిమేనేజర్ టోషిమిట్సో(52) ఆత్మహత్య చేసుకున్నాడు. ఆ అగ్నిప్రమాద బాధ్యత తనపైననే వేసుకొని ఆతడొక సిటీబ్రాన్ పెట్టి తుపాకితో కాల్చుకొని మరణించాడు.

పాలనా భారం, సహ ప్రణాళికా కార్యక్రమాల ఒత్తిడి

ప్రధానోపాధ్యాయులపై తగ్గుతేనే బోధనా ఫలితాల అభివృద్ధి సాధ్యమని సెమినార్‌లో అభిప్రాయం

వరంగల్, మార్చి 18

రాష్ట్రస్థాయిని వరంగల్‌లో 4 వతేదీన ప్రారంభమైన ప్రధానోపాధ్యాయులు, విద్యావేత్తల సెమినార్ 11 వ తేదీన ముగిసింది. ప్రభుత్వ బోధనాభ్యసన కళాశాలలో యేర్పాటు చేయబడిన యీ సెమినార్‌లో "నేడు ఉన్నత పాఠశాలలు, బహుళార్థ సాధక పాఠశాలలు, బేసిక్ ట్రైయినింగ్ పాఠశాలలలో ప్రధానోపాధ్యాయుల బాధ్యతలు విపరీతంగా పెరుగుచున్నవనియు, దీర్ఘకాల సెలవులు కూడ వినియోగించుటకు వీలు లేకుండ ప్రధానోపాధ్యాయులు నిర్విరామంగా పని చేయవలసి వచ్చుచున్నదని తద్వారా బోధనా స్థాయిని పెంపొందించుట పట్ల తమ దృష్టిని కేంద్రీకరింప లేకుండా ఉన్నారనియు ఏకైక అభిప్రాయం వ్యక్తం చేశారని తెలుస్తున్నది. ఇదేకాక అనిర్దిష్టమైన సహ ప్రణాళికా కార్యక్రమాలు, పరీక్షల ఫలితములపై దుష్ప్రభావము చూపు చుండుటచే, కనీసం సంవత్సరం శిక్షణ తర్గ్‌లోనైన కాలుర కు పాఠశాలా విషయముల అధ్యయనకు వీలగునట్లుగా వాతావరణం కలిగించాలని ఉద్ఘాటింపబడినది. స్కూలు ఫైనల్ పరీక్షలలో భారీయెత్తున విద్యార్థులు కాపీలు కొట్టడాన్ని నివారించుటకు విద్యాధికారులు సమర్థవంతంగా పరీక్షలను నిర్వహించుటకు తగు చర్యలు తీసుకొనక పోతే, ఉపాధ్యాయులను "ఇన్‌విజిలేటర్లగా" నిర్బంధించకూడదనియు, "ఆబ్జెక్టివ్" విధానం నిష్ప్రయోజనంగా ఉన్నదనియు, దానిని అభివృద్ధి పరుపవలెననియు సూచింపబడినది. "క్యుమ్‌లేటివ్ రికార్డు" పద్ధతి క్లిష్టంగా ఉండి విద్యార్థి ప్రయోజనాలకు హాని కలిగించుచున్నదనియు నేడు హాయ్యర్ సెకండరీ దశలో 12 వ తరగతి సిలబస్ పి. యు. సి. కన్నా ఎక్కువగా ఉండుటవలన విద్యార్థుల భవిష్యత్తుకు నష్టము వాటిల్లుచున్నదనియు, ప్రీ ప్రొఫెషనల్ తరగతులలో ప్రవేశించే విధంగా 12 వ తరగతి విద్యార్థులందరి కవళాశం కలిగించాలని సూచింపబడినది. గ్రంథాలయములు సాంఘిక విద్యా కేంద్రములుగా ఉపయోగ పడవలెననియు, జిల్లా స్థాయిని ప్రధానోపాధ్యాయుల సమావేశంలో గ్రంథాలయములోని గ్రంథముల నిర్ణయం చేయవలెనని సూచింపబడినది. సైన్సు బోధించే ఉపాధ్యాయులు ప్రయోగాలపై ఎక్కువ శ్రద్ధ వహించుట లేదని విమర్శింపబడినది. ఆధునిక శాస్త్ర విజ్ఞానాంశము సైన్సు పుస్తకములలో చేర్చబడవలెనని సూచన చేయబడింది.

సెమినార్ డైరెక్టరు శ్రీమతి శారదాబాయి, వెంకటస్వామి అధ్యక్షతన జరిగినది. వెస్లీ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీ కె.ఎ. జోనాథన్ కార్యదర్శిగా వ్యవహరించారు.

నందిగామ ప్రభుత్వ బేసిక్ ట్రైనింగ్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీ ఎ. వి నాయుడు మేడ్చల్ ప్రభుత్వ బేసిక్ ట్రైయినింగ్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీ వి. వి. రామకృష్ణారావు, అనంతపూరు ప్రభుత్వ బహుళార్థ సాధకోన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీ జి. రామకృష్ణయ్య, విశాఖపట్నం సి. బి. యం హైస్కూలు ప్రధానోపాధ్యాయులు శ్రీ టి. వి. రామమూర్తి, బందరు నోబెల్ హైస్కూలు ప్రధానోపాధ్యాయులు శ్రీ జి. యస్. ప్రకాశరావు వివిధ కమిటీలకు కన్వీనర్లుగా వ్యవహరించారు. ముగింపు సమావేశంలో ఉస్మానియా విశ్వవిద్యాలయం, కాలేజి ఆఫ్ ఎజ్యుకేషనల్ ప్రొఫెసర్ శ్రీ కె. వేదాంతాచారి ఉపన్యసించారు. సెమినార్‌కు సీనియర్ డిప్యూటి డైరెక్టర్ శ్రీ వామన్ రావు, రీజియనల్ డెప్యూటి డైరెక్టరు శ్రీ సర్ ఫరాజలి, వరంగల్ విద్యాశాఖాధికారి శ్రీ కె. వేంకటేశ్వరరావు, ప్రభుత్వ బహుళార్థ సాధకోన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీ టి. వి. నారాయణ, ఎ. ఎ. వి ఉన్నత పాఠశాలప్రధానోపాధ్యాయులుశ్రీవై.వి. శాస్త్రి, వరంగల్ ఆర్ట్సు కళాశాల ఉపన్యాసకులు శ్రీ ఎ. నరసింహారావు స్థానిక విద్యావేత్తలు హాజరయ్యారు. రామప్ప మున్నగు చారిత్రకస్థలాలను సెమినారు ప్రధానోపాధ్యాయులు సందర్శించారు. రీజియనల్ ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ శ్రీ గోవింద కృష్ణయ్య సెమినారును ప్రారంభించారు.

శ్రీ గోవింద వల్లభ పంత్‌కు సెమినార్ శ్రద్ధాంజలి

వరంగల్ జి. యెడ్ ట్రైయినింగ్ కళాశాలలో జరిగిన ఆంధ్రప్రదేశ్ ప్రధానోపాధ్యాయులు, విద్యావేత్తల సెమినార్ మార్చి 7న భారతప్రభుత్వ హోం శాఖామంత్రి గోవింద వల్లభ్ పంత్ నిర్యాణం వినగానే కళాశాల ప్రిన్సిపాల్, సెమినార్ డైరెక్టర్ శ్రీమతి శారదాబాయి వెంకటస్వామి అధ్యక్షతన ప్రత్యేక సంతాప సభను సమావేశపరిచి కార్యక్రమాన్ని మరునటి రోజుకు వాయిదా వేశారు.

శ్రీ గోవింద వల్లభ్ పంత్ దేశసేవా నిరతిని, పాలనా దక్షతను అసాధారణ గుణ గణములను ప్రశంసించుచూ మదనపల్లి థియొసాఫికల్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీ సి సుబ్బారావు, వెస్లీ మల్టిపర్పస్ హైస్కూలు ప్రధానోపాధ్యాయులు శ్రీ జోనాథన్ ఉపన్యసించారు. సభవారు మౌనంతో నిలబడి శ్రీ పంత్ ఆత్మశాంతికి ప్రార్థించారు. సంతాప తీర్మానాన్ని ఏకగ్రీవంగా ఆమోదించారు. తీర్మానాన్ని వివేకవర్ధనీలకు బహుళార్థసాధకోన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీ డి. సాలే ప్రతిపాదించగా మేడ్చల్ ప్రాథమిక శిక్షణాలయ ప్రధానోపాధ్యాయులు శ్రీ వి. వి. రామకృష్ణారావు బలపరిచారు.

కాంగోలో భారత వ్యతిరేక ప్రచారం

లియోపాల్డువిల్లే, మార్చి 18

భారత దళం ఇంచటికి చేరనున్న యీ సమయంలో కాంగో వాయకులు భారత వ్యతిరేక భావాలను కలిగించుటకై ప్రచారము చేయుచున్నారు. కాంగో వాయకులే కాక కొందరు పాశ్చాత్యదౌత్యాలయాలకు చెందిన సభ్యులు కూడ యీ పనికి దిగారు.

4,700 సైనికులతో కూడిన భారత దళాధిపతి బ్రిగేడియర్ కె. ఎ. ఎన్. రాజా తన సైనికులు రాకకు ఏర్పాట్లుచేయు నిమిత్తం నిన్న యిచటికి వచ్చారు.

తాత్కాలిక ఇంటరీయర్ మంత్రి శ్రీ ఆల్బర్టుడెల్వార్స్ భారత సేనల రాకను విమర్శిస్తూ ప్రెసిడెంట్ కసవుబు, తదితర కాంగో వాయకులు టానానారివ్ సమావేశ ప్రాంతం నుండి యేభయాన్ని కనబరుస్తు బాగ్ హామర్ షెల్టుకు కేబుల్ పంపారో అట్టిది ధ్రువపడిందన్నారు.

భారత సేనలు కాంగోలో ప్రవేశించుటతో కాంగో వలస రాజ్యంగా మారినట్లేనని కొన్ని కామన్వెల్తు దౌత్యాలయాలు బహిరంగంగా ప్రచారం చేయుచున్నవి.

"భారత సైనికులు మొదట వస్తున్నారు. వారి తర్వాత 2 లక్షలమంది భారతీయులు కాంగోకు వలస రాగలరు" అని కొన్ని కాంగో పత్రికలు వ్రాశాయి.

ఎలిజబెత్‌రాణి భారత దేశమును పర్యటించు చున్నపుడు భారత దేశముపై చేయబడు విమర్శలు తగ్గియుండెను. కాస్త మళ్ళీ యిప్పుడు అవి పెచ్చుగా సాగుచున్నవి.

భారత సైన్యాలకు వ్యతిరేకంగా సాగించబడుచున్న యీ ప్రచారము లియోపాల్డువిల్లే ప్రజల్లో దురభిప్రాయాన్ని కలిగించగలదని భావించబడుచున్నది.

భారత సైన్యం యిచటికి రాగానే సమితి సేనలు బలపడగలవని అందువల్ల కాంగో వారు సమితిని బెదిరించుటకు పూనుకొంటుందని కాంగోవారు, పెక్కు దౌత్యాలయాల వారు అనుకొనుచున్నట్లు పరిశీలకులు భావిస్తున్నారు.

గినియాలోని బంగారు, వజ్రం పరిశ్రమలు

కానాక్రీ, మార్చి 18

గినియా తన దేశంలోని బంగారు, వజ్ర పరిశ్రమల జాతీయం చేసింది. ప్రెసిడెంట్ షెకెటూరే ఈ పరిశ్రమల జాతీయంచేస్తూ ఒక డిక్రీ జారీ చేశారు.

కేంద్ర హోంమంత్రి పండిత గోవింద వల్లభపంత్ మృతికి సంతాపం తెలుపుటకు నగరంలోని వివిధ సాంఘిక సాంస్కృతిక సాహిత్య సంస్థ

ఆధ్వర్యాన యీనెల 16 న సుల్తాన్ బజార్ ప్రజాపరిషత్ కోఠీలో బహిరంగ సభ జరుగుతుంది. రాష్ట్ర ఉపముఖ్య మంత్రి శ్రీ కొండావెంకట రంగారెడ్డి సభకు అధ్యక్షత వహిస్తారు.

వైశ్య మహాసభకు శాశ్వత ఆదాయం ఏర్పాటు

జనగామ మహాసభలో శ్రీ కె. ఆర్. కృష్ణయ్య శెట్టి సూచన

జనగామ, మార్చి 18

ఆర్యవైశ్య మహాసభ కేవలము ధనిక వర్గము వారికిగాని, పెద్దవారికిగాని చెందినది కాదని ప్రతి ఒకరు చిన్న పెద్ద భేదములేక జాతి అభ్యుదయమునకు కృషి యొనర్పవలయునని ఐకమత్యమును సాధించాలని సహకార భావం పెంపొందాలని ఇక్కడ జరిగిన ఆంధ్రప్రదేశ్ ఆర్య వైశ్య ఐదవ మహాసభలకు అధ్యక్షత వహిస్తూ శ్రీ కె. ఆర్. కృష్ణయ్య శెట్టి పేర్కొన్నారు. వారు వైశ్యులు ఎదుర్కొనే వివిధ సమస్యల సమీక్షిస్తూ ఇలా తమ ఉపన్యాసాన్ని కొనసాగించారు:-

నేను ఆర్యవైశ్య మహాసభ ఆర్యక్షుడుగా కొన్ని గ్రామములు పర్యటించిన సందర్భములో పుర ప్రముఖులు కనీసము 116 రూపాయలు కొప్పున విరాళముల నొసంగి ఒక క్రొత్త పద్ధతిని అరంభించి నందుకు వారలకు నా ధన్యవాదములు అర్పించుచున్నాను. మహాసభ అధ్యక్షుడు వేంచేసిన సమయమునందైన కనీసము 116 రూపాయల విరాళమును సమర్పించు ఆచారమును అన్ని గ్రామములవారును పాటింతురని విశ్వసించుచున్నాను.

మహాసభకు నిధులుకాని, శాశ్వత ఆదాయముకాని లేదు. ధనములేనిది ఏ కార్యమును సాధించలేము. కనీసము ప్రచారమునకైనను ద్రవ్యము కావలెను, మన ఆదర్శములను ప్రచారము చేయుటలో మన జాతియొక్క పవిత్రతను, ప్రాముఖ్యమును నిలువబెట్టుకొనుటయే మన ప్రధాన లక్ష్యము గనుక వానిని సాధించుటకు ద్రవ్యము అత్యవసరముగా కావలసియున్నది.

మంచిర్యాల మహాసభలో కనీసము ఒక లక్ష రూపాయలకైనను మహాసభ కార్య కలాపములకు సేకరించవలెనని తీర్మానింపబడెను. ధన సేకరణ ఏ విధముగా చేయవలెనను విషయము విశదిగా చర్చించితిమి. ప్రధాన లక్ష్యములను తెలుపుట, కారణములను వివరింపక. ధన సేకరణకు ఉపక్రమించిన ఎడల పరాకారము దొరకునను సందేహము. ఆర్యవైశ్య మహాసభకు కార్యాలయము లేదు, జంట నగరములలో కల్యాణ మందిరములులేవు. హైద్రాబాదులో ఒక వైశ్యసత్రముకూడ లేదు. ఆర్యవైశ్య జాతికి సంబంధించిన అన్ని కార్యములను సాధించుటకు ఒక భవనము అత్యావశ్యకము. ఆ భవనము మహాసభకు శాశ్వత ఆదాయము లభింపచేయువట్టిదిగా వుండిన యెడల అందరికి అంగీకారముగా వుండును.

జంటనగరములు ఆంధ్రప్రదేశ్‌కు ముఖ్య పట్టణములైనందున ఉన్నత న్యాయస్థానమునకును, సైకిలేరియట కార్యములకును, ఇంజినీర్నో పనులకు మనవారు రావలసియున్నది. అక్కడికి వచ్చినవారు ఏ హోటలునందో విశ్రమించి పోవుటకంటె మనదే ఒక వసతిగృహమున్న యెడల అట్టి వారికి ఉపయోగపడును. మనలో ఐకమత్యము పెంపొందించుటకు సాధ్యమగును. ఆ వసతిగృహము నుండి మహాసభకు ఏటేట కొన్ని వేల రూపాయలు ఆదాయము నిరాటంకముగా రాగలదు. అట్టి భవన పరిసరములందు ఆర్యవైశ్య జాతికి సంబంధించిన అన్ని సంస్థలను నెలకొల్పుటకు ప్రయత్నించవచ్చును. వసతి గృహము, అనుబంధ సంస్థలకు కావలసిన భవనములు నిర్మించుటకు అనులక్ష్యములను తెలిపి, ద్రవ్యము సేకరింప ప్రయత్నించిన ఎక్కువ కష్టము లేక కావలసినంత ద్రవ్యము వసూలు అగునని చాలామంది అభిప్రాయపడుచున్నారు. ఆ విధముగా శాశ్వతమైన ఆదాయమును సేకరింపకలిగిన ఎడల, పోయినవారి దగ్గరికే మఱలపోయి విరాళములకై ఇబ్బంది పెట్టవలసిన ఆగత్యత తగ్గును. పైన తెలిపినట్టి లక్ష్యములను ఆధారము చేసికొని ద్రవ్య సేకరణ చేయుట మీకందరికి అంగీకారమని నేను విశ్వసించుచున్నాను.

భారతదేశపు ప్రస్తుత పరిస్థితులను మనము గ్రహింపక తప్పదు. రెండు ప్రక్కల పాకిస్తాను, ఉత్తరవైపున చైనా మనకు కంటక పరిస్థితులను కలుగచేయుచున్నవి. మనదేశమందు కూడ అక్కడక్కడ జాతీయ కలహములు జరుగుచునే యున్నవి. అట్టివి సంభవించినప్పుడు ముఖ్యముగా చిన్న గ్రామములందు, నష్టకష్టములకు గురి కాబడువారు మన జాతివారు. దేశరక్షణ, ఆత్మరక్షణ మన ప్రధాన కర్తవ్యములు. అన్ని గ్రామములందును వ్యాయామశాలలను నెలకొల్పి, యువకులెల్లరు బలియులు కావలసియున్నది. బలముగాగానే ధైర్యము తనంతటదానే వచ్చును. మనకు బలము, ధైర్యము ఉన్నవని తెలియగానే మన విరోధులు మన జోలికిరారు. నేతాజి సుభాషు చంద్రబోసు భారత జాతీయ సైన్యమును (ఐ.ఎన్.ఎ.) ప్రోగుచేసిన విషయమున మనకు తెలిసినదే. అతని ఆదర్శము కొనియాడ తగినది. మన యువకులందరు అట్టి అవకాశములను వుపయోగించుకొనవలెనని నా కోరిక.

బాలుర విద్యకుగాను వసతి గృహముల నిర్మించి. స్కాలరుషిప్పుల నిచ్చి మనవారు ఎంతో కృషి చేయుచున్నారు. విద్యావంతులైన తరువాత ద్రవ్య మార్జించుచున్నను, ఇతర విద్యార్థుల కుపకరింప వీలుకలిగియున్నను, తమ ధర్మమును గుర్తించి పని వారు అనేక మంది వున్నారు. కొంతవఱకైన వారి కృతజ్ఞతను ద్రవ్యరూపమున వెలిబుచ్చిన ఇతర విద్యార్థులకు సహకరించిన వారగుదురు.

ఆర్యవైశ్యులు కుబేరవంశీయులు, ధనవంతులు అను ప్రతీతి గలదు. కాని ఇప్పటి స్థితి గమనించిన ఎడల ధనవంతులు అని చెప్పుకోగలిగినవారు చాల తక్కువ. మధ్య తరగతి వారు, తక్కువ తరగతి వారు ఎక్కువ. మనలో ఏ ఒక్క పురుషుని ఆర్జనపైననే కుటుంబమంతా పోషింపబడుచున్నది. ప్రతిష్ఠలకు ఆడంబరములకు ప్రాకులాడే జాతి గనుక మన వారిలో పాకెటికి ధనిక వర్గముకంటే బీదవర్గము హెచ్చుగుచున్నది. అట్టి బీదవారికి వ్యాపారములు చేసుకొనుటకు పెట్టుబడి దొరుకుట కష్టమగుచున్నది. ద్రవ్యవంతులు వడ్డీలేక కొంత మూలధనమును పోగుచేసి ఒక సంస్థ ద్వారా బీదవారికి తక్కువ వడ్డీతో అప్పులు ఇచ్చుటకు సదుపాయములు ఏర్పరచవలెను.

సంపాదించుటకు ఆరోగ్యము, శక్తిలేనట్టివారికి, ఆర్తరక్షణ సంఘములు ఏర్పాటుచేసి, సానుభూతి తెలుపవలసిన కర్తవ్యము ధనికులపైన వున్నది.

ప్రభుత్వమువారు విధించు పన్నులను గమనించి అయినను అట్టి సంస్థలకు సహాయముచేసి కృతార్థులు కావలెను. ఎంతో కష్టపడి సంపాదించిన ద్రవ్యము వదలిపోవుచున్నాము. మనము చేసిన కార్యముల యొక్క ఫలితము వెంబడి వచ్చును. దీనిని జ్ఞాపకముంచుకొని, వీలుకొలది మనలో బీదవారికి సహాయము చేసి పుణ్యపు సంపాదించుకొనవలెను. మనవారే అనేకమంది సహాయము పొందుటకు అర్హులుగా వున్నప్పుడు వారిని గమనించకపోవడము సమంజసము కాదు అని చెప్పక తప్పదు.

నేటివిద్యావిధానమునందు నైతికమతసంబంధమైన విద్యకు కావులేకుండుట ముఖ్యమైన లోపముగల పరిణమించినది. పాఠశాలలందును, కళాశాలలందును నీతిశాస్త్ర బోధన అసలే లేదు. అకారణముగనే విద్యాసంస్థలందు క్రమశిక్షణ లోపించి, అవినీతి తాండవించుచున్నది. పెద్దల యెడ గౌరవము చాలవరకు తగ్గిపోయినది. విద్యార్థులలో భయభక్తులుకానరావు. వ్యాఖ్యాన విమర్శలు పెచ్చుపెరిగినవి. నైతిక పతనమువలననే నేటిపరిస్థితులు విషరూపము దాల్చియున్నవి. సర్వమత సమన్వయసూచనలో ఒకప్రణాళికను తయారుచేయవలయును. ప్రతి పాఠశాలయందును, ప్రతి విద్యాసంస్థలోను, ముఖ్యముగా వసతిగృహములలోను భగవత్ ప్రార్థనము జరుగవలయును. ఆప్రార్థన యెట్టిదైయుండవలయునో విద్యావేత్తలు, మతాధిమానులు చర్చించి నిర్ణయించుట మంచిది.

ప్రస్తుతకాలమున వ్యాజ్యములు, వ్యవహారములు తీర్చుకొనుటకు న్యాయస్థానములకు పోయ

ఆకాశవాణి

హైదరాబాదు-ఎ

బుధవారం, మార్చి 15

405.4 మీ (740 కి.హెర్ట్జ్)

ఉ: 6-30 సుప్రభాతం, 6-40 భక్తి రంజని: 7.00 తెలుగు వార్తలు, 7.15 చంద్రశేఖర్: వేణువు, 7.45 సంగీత కిరణ, 8-00 తెలుగు వార్తలు, 8-15 హిందీ వార్తలు, 8-30 హిందూస్థానీ సంగీత కిరణ, 8-45 ప్రసార సమాప్తి.

11.00 ఉన్నత పాఠశాలలకు, 11.30 ప్రసార సమాప్తి.

మ: 12-30 కార్మికుల కార్యక్రమం (విజయవాడ నుండి రిలే), 1-00 మహిళా సమాజం, 1-30 రంగారావు కారంబారి, 1.50 తెలుగు వార్తలు, 2-00 కంగారావు కారంబారి, 2-10 ఉర్దూ వార్తలు, 2-20 ఉన్నత పాఠశాలలకు (ఉర్దూ), 2-50 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

సా: 6-00 స్థానిక వార్తలు, 6-05 ప్రాంతీయ వార్తలు, 6-15 కరణం కార్యక్రమము (ఉర్దూ), 7-00 తెలుగు వార్తలు, 7-15 వాగ్గేయ కోకిల రేడియో ప్రసంగము (హిందీ), 7-30 నాటక సప్తాహము 9-00 అంతా, 9-15 ఉర్దూ వార్తలు, 9-30 జాతీయ పథకం ప్రసంగం (ఢిల్లీ నుండి రిలే), 9-50 మగనమ్ సంగీత్ 10-00 రంగారావు కారంబారి, 10-30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

హైదరాబాదు-బి

49.02 మీ (6120 కి.హెర్ట్జ్)

ఉ: 6-30 హైదరాబాద్ ఎ వరె, 6-45 ప్రసార సమాప్తి.

11.00 హైదరాబాదు ఎ వరె, 11-30 ప్రసార సమాప్తి.

30.86 మీ (9720 కి.హెర్ట్జ్)

మ: 12-30 హైదరాబాద్ ఎ వరె, 2-10 శాస్త్రీయ సంగీతం 2-30 టి. ఎస్. తుంద్ర శేఖర్: వేణువు, 2-50 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

60.22 మీ (4980 కి.హెర్ట్జ్)

సా: 6-30 హైదరాబాదు ఎ వరె, 6-45 గ్రామీణ కార్యక్రమము 7-00 తెలుగు వార్తలు, 7-15 వాగ్గేయ కోకిల రేడియో ప్రసంగము (హిందీ), 7-30 నాటక సప్తాహము 9-00 అంతా, 9-15 ఉర్దూ వార్తలు, 9-30 జాతీయ పథకం ప్రసంగం (ఢిల్లీ నుండి రిలే), 9-50 మగనమ్ సంగీత్ 10-00 రంగారావు కారంబారి, 10-30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

తేదీ 15-3-61 ఆదివారము జరుగవలసిన వేలం

18-3-61 శనివారము ఉ: 10 గం: దివాన్ దేవిడిపద్ద జరుగును

పెద్ద మొత్తములో రంగూన్ టేక్ వుడ్ దూలములు, జానములు, తలుపులు, కిటికీలు, ఇనుప దూలములు, గర్డర్లు, జంక్ షీట్లు, పోలీసు మిలిటరీ క్వార్టర్ల నుండి పీకరించబడిన నిర్మాణపు వస్తువులు, రేవిడీలనుండి పీకరించబడినవి ఫ్లిన్ కర్, శాశరి డ్యూరీలు, ఫ్యాన్స్ ఎల్బోస్ డైట్రిబ్యూటర్స్‌లో గల ఇతరులకు పాడు లేని దుస్తులు, బరన్ ప్యాక్స్, హైదరాబాద్ కన్స్ట్రక్షన్ కంపెనీలవి పీకివేయబడిన వస్తువులు మరియు ఉపయోగకరమైన సామాగ్రి.

17-3-61 శుక్రవారం తనిఖీ.

జె. మూసా & సన్స్, ఆక్షనీర్స్. ఫోన్: 6111.

వేటినుండి 17 వ తేదీ వరకు

ప్రతిరోజు 2-30 లకు

ప్రత్యేక మ్యాటినీలు.

చిన్న కోడలు

మార్కండేయ, కృష్ణకుమారి.

కమల్

థియేటర్ మాట్, హైదరాబాద్.

(Nima)

ఆఫీసు గుమస్తాల జబ్బుచీటీ 583 గుమస్తాల మన్నింపు

సరంబు తెలంగాణాలో సంక్షేమ పనిట్లు ముఖ్యమంత్రి వెల్లడి

హైదరాబాదు, మార్చి 18

ఆఫీసు గుమస్తాల జబ్బుచీటీ 1960 సంవత్సరం 5వ తేదీవరకు తెలంగాణ ప్రాంతంలో 583 గుమస్తాలు చనిపోయారని మొన్న రాష్ట్ర ఎగువ సభలో ముఖ్యమంత్రి శ్రీ డి. సంజీవయ్య తెలిపారు.

జబ్బు సరిగ్గుటకు తీసుకోవలసిన చర్యలను వివరిస్తూ ఆంధ్ర రాష్ట్రీయ సరిహద్దులందు జబ్బువ్యాప్తి నిరికట్టుటకు మొబైల్ డిస్పెన్సరీలు ఏర్పాటు చేయబడినవని, 5241 గుమస్తాలకు టీకాలు తీయబడినవని ఆయన చెప్పారు.

గూడూరులో వృత్తివిద్యా కేంద్రం

వడ్రంగులకు, కమ్మరులకు సహాయపడేనిమిత్తం స్థాపన

గూడూరు, మార్చి 18

కృష్ణాజిల్లా గూడూరు పంచాయతీ సమితి ఆధ్వర్యమున పైకేంద్రమునకు ఇటీవల సమితి అధ్యక్షులు శ్రీ బి. నిరంజనరావు బి.ఎల్.ఎల్.బి. గారు ప్రారంభోత్సవము గావించిరి. ఈ సమావేశమునకు గూడూరు, పరిసర ప్రాంతములందుగల వడ్రంగము, కమ్మరము చేయు వసివారలు హాజరైరి.

ఈ కేంద్రము స్థాపించిన ఉద్దేశ్యములను బ్లాకు డెవలెప్‌మెంట్ ఆఫీసరు శ్రీ శ్రీరామూర్తి వాగ్గూపదార్యులుగారు వివరముగ తెలియచేయుచూ యీ కేంద్రమును పైవృత్తిదారులు ఉపయోగించుకొని వారి ఆదాయమును వృద్ధిచేసుకొనవలసినదిగా విజ్ఞప్తిగావించిరి. యీ కేంద్రములో గల మాతృపరికరములు యెట్లు ఉపయోగించవలయునో అక్కడ పనిచేయుచున్న ఉద్యోగులు ప్రదర్శనముగావించిరి. ఈ ప్రదర్శనమును వృత్తిదారులు చూచి తమ భావిజీవితములందు యీ కేంద్రమును ఉపయోగపడగలదని ఆశాభావమును వెలిబుచ్చిరి. సమితి అధ్యక్షులు శ్రీ బి. నిరంజనరావుగారు వృత్తిదారులను ప్రోత్సహిస్తూ యీ కేంద్రమును తప్పక ఉపయోగించవలెనని ఉద్బోధించిరి. పరిశ్రమల విస్తరణాధికారి శ్రీ కె. వాగభూషణంగారు వందనసమర్పణ గావించిరి.

7.00 తెలుగు, 7-15 గ్రామస్థుల కార్యక్రమము 7-30 హైదరాబాదు ఎవరె, 9-00 ఆం-వా, 9-15 "రేడియో వార్తావాహిని" 9-30 హైదరాబాద్ ఎ వరె, 10-30 వాతావరణ సూచన, ప్రసారసమాప్తి.

విజయవాడ

857.1 మీ (840 కి.హెర్ట్జ్)

ఉ: 6-30 సుప్రభాతం, 6-40 భక్తి రంజని. (హైదరాబాదు నుండి రిలే), 7.00 తెలుగు వార్తలు, 7-15 హైదరాబాదు ఎ వరె, 7-45 సంగీత కిరణ, 8-00 ఆం-వా, 8-15 హిం-వా, 8-30 వర్తమాన సారము, 8-45 ప్రసార సమాప్తి.

11-00 ఉన్నత పాఠశాలలకు. (హైదరాబాదు నుండి రిలే), 11-30 ప్రసార సమాప్తి.

మ: 12-30 కార్మికుల కార్యక్రమము, 1-00 మహిళా సమాజం. (హైదరాబాదు నుండి రిలే) 1-30 సంగీత గోష్ఠి, 1-50 తెలుగు, 2-00 వాతావరణసూచన, ప్రసారసమాప్తి.

సా: 6-00 స్థానిక ప్రసారములు, 6-05 ప్రాంతీయవార్తలు, 6-15 గ్రామస్థుల కార్యక్రమము, 7-00 తెలుగు, 7-15 గ్రామస్థుల కార్యక్రమము, 7-30 ప్రేమావర్షియం రంగస్థల నాటక రచన. కీ. శే. వేదం వేంకటరాయశాస్త్రి సమర్పణ: డి. సీతారామశాస్త్రి బృందం (అపూర్వుల సమక్షంలో), 8-00 ఆం-వా, 9-15 లలిత సంగీతం: పి. వి. సుబ్బలక్ష్మి, 9-30 ఆంగ్లంలో 9-50 రామనవమి సుబ్బారావు: వీణ, 10-30 వాతావరణ సూచన, ప్రసారసమాప్తి.

కస్తూరిబా స్మారకనిధికి రూ.26 వేలకు పైగా విరాళాలు

స్థానిక వ్యాపారస్తుల వాగ్దానం

హైదరాబాదు మార్చి 18

ముఖ్యంగ్రామాలలో నివసిస్తున్న వారి విషయంలోను మహిళలు, పిల్లలకు సంబంధించిన ప్రగతికి పాటుపడుటకు కస్తూరిబా జాతీయ స్మారక నిధి ప్రత్యేకశ్రద్ధతీసుకొని చేస్తున్న కృషి ప్రశంసనీయమయినదని కేంద్ర పరిశ్రమలమంత్రి శ్రీ మహావీరుడు నిన్న ఉదయం తమ సంతృప్తిని వెల్లడించారు.

కేంద్రమంత్రి శ్రీ పాటిల్ నిన్న ఉదయం ఎగ్జిబిషన్ క్లబ్‌లో కస్తూరిబానిధి సంస్థ తలపెట్టిన విరాళాల సేకరణ ఉద్యమ సందర్భంలో జరిగిన ఒకసమావేశంలో ప్రసంగిస్తూ గ్రామాల అభివృద్ధిమీదనే భారతదేశ ప్రగతి ఆధారపడి వున్నదన్నారు.

సమావేశానికి నగరంలోని పారిశ్రామిక వేత్తలు, వర్తక ప్రముఖులు హాజరయినారు.

దేశంలోని వివిధ రాష్ట్రాలకు చెందిన రాలా గ్రామాలకు ఈ సంస్థ ఆధ్వర్యాన పాగే కార్యక్రమాలు వ్యాప్తిలోనున్నాయని శ్రీ మహావీరుడు పేర్కొంటూ ప్రసంగించారు. గ్రామీణ వైద్యప్రాథమిక విద్యలకు సంబంధించిన కేంద్రాలు యేర్పడి పనిచేస్తున్నాయని వీటిద్వారా గ్రామ సేవికలుగా శిక్షణపొందినవారిని సేవా రంగంలో కార్యోన్ముఖులను చేయటం జరుగుతుందని ఆయన వివరించారు.

రాష్ట్ర లఘుపరిశ్రమల మంత్రి శ్రీ కొండాలక్ష్మణ్ సమావేశానికి అధ్యక్షత వహిస్తూ సంస్థ తలపెట్టిన విరాళాల సేకరణ కార్యక్రమం యొక్క ఉద్దేశ్యాలను వివరీకరించారు. ప్రజలలో విరాళాలను సేకరించటంలో పత్రికి చేయటమనేది జరగ జరుగుచూడబడుతుందని ఆయన చెప్పారు.

సంస్థ ప్రాంతీయ ప్రతినిధి శ్రీమతి జ్ఞానకుమారి పాండా రేవిన ప్రసంగంలో కస్తూరిబా స్మారకనిధి సంస్థ పాగించిన కృషిని ప్రస్తుతం యెదుర్కొంటున్న సమస్యలను వివరిస్తూ అందరినీ ఉద్దేశించి ఈ విధంగా ఆమె ఇచ్చిన పిలుపు ఫలితంగా స్థానికంగా అధ్వర్యాన 3 లక్షల రూపాయలు విరాళాలు రూపంలో పోగు చేయుటకు వీలు వున్నదని చాలామంది రూ. 15 వేలు ఇంటింటికి తిరిగి వసూలు చేస్తారన్నారు. శ్రీ పి. ఎల్. భంగారి క్వారి రూ. 10 వేలు, నిజాంనుగర్ ఫ్యాక్టరీ రూ. 5 వేలు, శ్రీ ఎ. పి. కైత్ రూ. ఒకవెయ్యి రూపాయలు. శ్రీ టి. వి. కపాడియా రూ. 4 వేలు, ఎత్రైజ్ కంట్రాక్టర్ల ద్వారా రూ. 5116లు, ఫ్రాంక్ యువక్ సమాజ్ రూ. 1116లు ఈ సంస్థకు విరాళాలరూపంలో అందజేసేందుకు సమావేశంలో వాగ్దానాలు చేయటం జరిగింది.

ఇంటింటికి వెళ్ళి విరాళాలు సేకరించుటకు నియుక్తులయిన గ్రామసేవికలు రూ 4 వేలు వసూలు చేయటం జరిగిందని వారు యీ ఉద్యమంలో యింకా యెక్కువ మొత్తాలు వసూలు చేయవచ్చునని తెలుపుతున్నారు.

సర్వీసెస్‌పై పంజాబ్ జట్టు గెల్పు

హైదరాబాదు మార్చి 18

రేసంపేట పోలీస్ గ్రౌండ్స్‌లో జరుగుతున్న 28వ జాతీయ హాకీ ఛాంపియన్‌షిప్ పోటీలో నిన్న పంజాబ్ జట్టు ప్రస్తుత ఛాంపియన్ జట్టు సర్వీసెస్‌ను 8-2 గోల్స్‌తో ఓడించింది. ఆట సగమయ్యేసరికి రెండు జట్లు సమానంగా గోలు చేశాయి.

నిన్న విజయం పొందిన పంజాబ్ జట్టు ఫైనల్స్‌లో రైల్వే జట్టుతో ఆడుతుంది.

పంజాబ్ రాష్ట్రంలో డాక్టర్ల కొరత

కనీసం నాలుగువందల మందియినా కావాలట

కురుక్షేత్ర, మార్చి 18

పంజాబ్ రాష్ట్రంలో ప్రభుత్వము నిర్వహించే ఆస్పత్రులలో డాక్టర్ల కొరత ఉన్నదని కనీసంనాలుగువందల మంది యోగ్యులైన డాక్టర్లుకావాలని పంజాబ్ ముఖ్యమంత్రి ప్రతాప్ సింగ్ కయిరాన్ తెలిపారు. పంజాబ్‌లో వచ్చి పనిచేయదలచిన ఇతర రాష్ట్రాల డాక్టర్లకు ప్రభుత్వం అవకాశమయిన సౌకర్యాలు కల్పించ గలదన్నారు. అన్నిహంగులుగల వైద్య కళాశాల ఒకేచోట ఏర్పరచడం సాధ్యంకాదు కాబట్టి కొన్ని వైద్య పాఠశాలలు ఏర్పరచ జరగలవన్నారు.

జంతువుల అంతరిక్షయానం

అన్నీ సజీవంగా తిరిగి తెప్పించబడినట్లు వార్త

మాస్కో, మార్చి 18

గతగురువారంనాడు రష్యాకు చెందిన "వోస్టాక్-ఆర్క్"లో అంతరిక్షంలోకి అంపబడిన జంతువుల్లో గిని పందులు, పల్లి ఎలుకలు, కీటకాలు ఉండినవి. మళ్ళీ ఆదేరోజు భూమిపైకి తిరిగి తెప్పించబడిన యీజంతరిక్ష వౌకలో "ఫ్లాస్కి" అనే కుక్కకూడ ఉండింది.

4వ్వర టన్నుల బరువుగల యీ అంతరిక్ష వౌక భూప్రదక్షిణలోకి వెళ్ళి భూమిపైకి మరలియిచ్చినవలనే శాస్త్రజ్ఞులు కొని తిరిగి అమర్చిన ప్రదేశంలోకి తేబడింది. అందుప్రయాణించిన జంతువులన్నీ మాస్కోకు తేబడినట్లు టాస్ వార్తనిచ్చింది.

విజయవాడ ప్రభుత్వ ఆస్పత్రి

ఉచితముగా పోలియో వ్యాధి చికిత్స

విజయవాడ, మార్చి 18

విజయవాడ ప్రభుత్వ ఆసుపత్రిలో పోలియో వ్యాధికి విత్తులు అందాయని ఈ ఆస్పత్రి చీఫ్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ రామన్న తెలిపారు.

గుంటూరు ప్రభుత్వ ఆస్పత్రి రైల్వే పెవిలియన్ డాక్టర్ పై. ఆర్. రెడ్డి విజయవాడ ప్రభుత్వ ఆస్పత్రిలో ప్రతిరోజు ఉదయం 9 నుండి 11 గంటలవరకు పోలియోరోగుల పరీక్షిస్తారు. తల్లిదండ్రులు ఆదాయములో నిమిత్తంలేకుండా పిల్లలందరికి పోలియో టీకాలు ఉచితముగా వేయబడుతవి.

ఒరిస్సా జనాభాలో 19.9 శాతం పెరుగుదల

కటక్, మార్చి 18

ఈ మాసం 1వ తేదీన ఒరిస్సా జనసంఖ్య 1,75,65,645 ఉన్నట్లు తేలింది. గత జనాభా లెక్కల తర్వాత యీ దశాబ్దంలో 19.9 శాతం పెరిగింది. 1941 నుండి 51 వరకు ఒరిస్సా జనాభాలో 6.4 శాతం మాత్రమే పెరిగింది. ప్రస్తుత జనాభా లెక్కల ప్రకారము 87,72,194 గురు పురుషులు, 87,98,451 గురు స్త్రీలు వున్నారు. అక్షరాస్యుల సంఖ్య మొన్నటి లెక్కల ప్రకారం 21.6 శాతం వుంది. పురుషులందు 34.4 శాతం కాగా స్త్రీలు 8.8 శాతం మాత్రమే అక్షరాస్యులుగా వున్నారు.

పశ్చిమ గోదావరి జిల్లా అత్తిలికి చెందిన శ్రీ కె. రామారావు పవర్‌నగర్‌లోని సాంఘిక సంక్షేమ శాఖ కేంద్రం వద్ద యీనెల 14 వ విశ్వరామంగా సైకిల్ తొక్కే కార్యక్రమాన్ని నిర్వహిస్తారు. మున్సిపల్ కార్పొరేషన్ సభ్యురాలు శ్రీమతి కువ్వర్ రాణి శ్రీ రావుగారే ప్రదర్శనాన్ని ఉపక్రమింప చేస్తారు.

ఆంధ్రప్రదేశ్ ఆర్య వైశ్య ఐదవ మహాసభ

ఆహ్వాన సంఘ అధ్యక్షోపన్యాసము

అనగాని, మార్చి 1

ఇక్కడ నిన్న మొన్న జరిగిన ఆంధ్రప్రదేశ్ ఆర్యవైశ్యసమవాహకులకు వచ్చిన ప్రతినిధుల ఆహ్వానిస్తూ శ్రీ తంగా వరసింహారావు గారిలా పలికారు:

భారతదేశములో అనాదినుండి ఆసేతుహిమాచలం పర్యంతము పేరు కెక్కినటువంటి మన వైశ్యజాతి. ఋగ్వేద రామాయణ మహాభారతములలో ప్రశంసింపబడుచున్న వైశ్యజాతి గాంచిన మన పాండిత్య వ్యాపారములు, ఈ మధ్యకాలములో విద్యా విధానము లోపించిన కారణమున, మనము స్వాతంత్ర్యము పొందటమే గాక మన జాతిలో జన్మించి ప్రపంచ వైశ్యజాతిగాంచిన విజయశంఖములూదిన గుప్తత్రవర్తులను వినయ విజ్ఞాన వీరత్వములో విశేషఖ్యాతి గాంచిన వీరుల మంత్రివర్యులను గూడా మరచి పోవునంతటి దుస్థితి మనకు సంప్రాప్తించినది. మధ్య మధ్య మహాత్మా గాంధీ, అమ్మారి లక్ష్మీనరసింహాస్వామి యాత్ర, పొట్టి శ్రీరాములు గారిలాంటి మహాప్రవక్తలెందరో మనలో జన్మించి మనతో కష్టనష్టముల కోర్చి మన జాతికేగాక మన రాష్ట్రమునకేగాక మన దేశానికే ధృవతారలై వెలుగుచు యావద్భారతజాతికే మార్గదర్శకులై ప్రబోధించినప్పటికిని, మనము యీ పాటికి అన్ని రంగాలలో వెనుకబడియున్నాము.

నేడు కోటి మావులు కూలోక ముపేగాక చంద్రలోక సూర్యలోకములే ప్రయాణించుటకు సృష్టి క్రమం కనిపెట్టుచున్న యీ కాలములో గూడా నేటి పరిస్థితులను గ్రహించక మూఢాచారములను పట్టుకొని ప్రాకులాడుచు కూపస్థ మండూకములవోలె నిద్దరపడుచున్నాము. మన రేటి ధనము మన దేశపే వ్యయమవుతున్నది. కాని అక్రమమో సక్రమమో తెలుసుకొనే స్థితిగూడా మనకు లోపించినది. దీనికి కారణము విద్యాలోపమనే చెప్పక తప్పదు.

జనగామ గ్రామము చరిత్ర ప్రసిద్ధిగాంచిన ఓరుగల్లు జిల్లాలో ఒక జాలూజా. ఎన్నియో మహా పుణ్యక్షేత్రముల మధ్య వ్యాపారస్థలముగా విరాజిల్లుచున్నది. దీనికి తూర్పుదిశన సమారుఇరువదిమైళ్ళలో అంధ్రావనికి ఆధ్యాత్మికవిజ్ఞానమునుప్రసాదించినట్రి పోతనామాత్యుని జన్మస్థల గలదు. కాకతీయసామ్రాజ్యమున కైకార్యధ్యక్షుడగు పాపాని సింగనమంత్రి గారు. దీనికి దక్షిణ దిశగా మా పట్టణమునకు సమారు ఎనిమిదిమైళ్ళపైన కీడికంటి కోదండ రామాలయము గలదు. పడమటిదిశన దక్షిణకాశియనబడే పోతేశ్వరాలయమున్నూ, కాకతీయ వైశ్యులకు పవిత్ర పాత్రమైన శైవముందిరమున్నూ, అష్టాదశవర్ణములు, అష్టాదశ మఠములు, కోటిలింగములు కలిగిన కొండపాక క్షేత్రము, అదే పడమటి దిశన మాయామోహితులైన మానవులకు మమకారరహితమైన మోక్షమును ప్రసాదించు అపర తిరుపతి యని ఖ్యాతిగాంచిన శ్రీ యాదగిరి లక్ష్మీనరసింహస్వామి పుణ్యక్షేత్రము గలదు. ఉత్తరదిశన సమారు ఇరువది ఐదు మైళ్ల దూరములో సమస్త జనులకు సంతోష మొసగూర్చే కొమురవెల్లి మల్లికార్జునాలయము, పన్నెండు మైళ్లలో కోరికలు కీర్చు కొడుకుటూరు సిద్ధేశ్వరాలయముగలదు జనగామ నగరముగూడా పది దేవాలయములతో పరిఢవిల్లుచు ప్రతినిత్యము శుభాకాంక్షల సందుకొనుచున్నది. యిట్టి తరుణమున యీ జాబూజా జామలమైన మాకు యీ మహాసభను ఆహ్వానించు భాగ్యము లభించినందులకు ధన్యులమైతిమి. మీ అమూల్యసమయమును ఈ మహాసభకు అర్పించినందులకు వాయకులకు, గాయకులకు, కళాకారులకు, కళారాధకులకు, విద్వాంసులకు, పండితులకు, కవులకు ఆహ్వానసంఘ పక్షమున ధన్యవాదములర్పించుచున్నాము.

టెక్స్‌టైల్ కార్మికుల బోనస్

శ్రీ వాసవదా, శ్రీ ఠాకర్‌ల మధ్య చర్చలు

అహమదాబాద్, మార్చి 18

భారతీయ ప్రతిమిల్లుల సమాఖ్య అధ్యక్షులు శ్రీ కృష్ణరాజ్ ఠాకర్ సీలోంకాయి ఎంతో మొన్న యిటికి వచ్చారు. దేశమునందలి 8 లక్షల టెక్స్‌టైల్ కార్మికులకు వర్తించు బోనస్ విషయాన్ని గూర్చి ఆయన భారత జాతీయ ట్రేడ్ యూనియన్ కాంగ్రెసు ప్రధాన కార్యదర్శి శ్రీ ఎస్. ఆర్. వాసవదాతో చర్చలు జరిపారు.

ఏదో ఒక పరిష్కారమును చేయుటకై శ్రీ వాసవదాతో చర్చించు నిమిత్తమై సమాఖ్య శ్రీ ఠాకర్ నేకు అధికార మిచ్చింది.

రాష్ట్ర పారిశ్రామికాభివృద్ధిలో మరో మెట్టు

అవసర సౌకర్యాల కల్పనకు ప్రభుత్వం సిద్ధంగా ఉన్నదని ముఖ్యమంత్రి ప్రకటన

హైదరాబాదు, మార్చి 18

5 లక్షల రూపాయల ప్రభుత్వ వాటా ధనంతో కొల్పబడ్డ ఆంధ్రప్రదేశ్ మైనింగ్ కార్పొరేషన్‌కు ముఖ్యమంత్రి శ్రీ దామోదరం సంజీవయ్య ఈనెల 16 వ రాష్ట్ర సచివాలయంలో పారిశ్రామిక శాఖ ప్రధాన కార్యదర్శి శ్రీ ఆర్. యస్. కృష్ణమూర్తి రాష్ట్ర ముఖ్యమంత్రికి స్వాగతం చెబుతూ రాష్ట్రంలో పారిశ్రామికాభివృద్ధికయి జరిగే కార్యక్రమాలలో గనులు విశేష పాత్రను వివరించారు. ఇక్కడ ఆస్‌బెస్టాస్, గ్రాఫైట్ ఇనుము, రాగి గనులు, చీనా మట్టికి సంబంధించిన వివిధరకగనుల కాళ్ళు లభించే అవకాశాలున్నాయని, ఖనిజ సంపత్తి విశేషంగా వున్నప్పటికి, వాటినిపొందుటకు తగినంత సాంకేతిక సంపత్తి లేనిస్థితి వున్నదని వీటిని సాధించడానికి ప్రభుత్వం యిటీధికంగా సహాయ మందజేయుటకయి యీ సంస్థను నెలకొల్పుటకు పూనుకొన్నదని ఆయన అన్నారు.

ముఖ్యమంత్రి శ్రీ సంజీవయ్య దేవనవర్సంగంలో రాష్ట్రంలోనే ఖనిజ సంపత్తితో తులతూగుతున్నప్పటికి పారిశ్రామికంగా చాల వెనుకబడి వున్నదని దానికయి కృషిచేయవలసి వున్నదన్నారు దీనిదృష్ట్యా రాష్ట్రపారిశ్రామికాభివృద్ధిస్థానం నెలకొల్పటం జరిగిందని ఆ పద్ధతులలోనే ఏర్పాటు చేయబడ్డ యీ సంస్థకు యిప్పుడు పారిశ్రామోత్సవం చేయటం తటస్థించిందని, యీ రెండు సంస్థల ఆధ్వర్యాన రాష్ట్రంపారిశ్రామికంగా అభ్యుదయ సంస్థాలో పురోగమించడానికి వీలు ఏర్పడగలదని చెప్పి కొత్తగా పరిశ్రమలు నెలకొల్పేవారికి ప్రభుత్వం వసతుల సౌకర్యాలు కల్పించి ప్రోత్సహిస్తుందని ఆయన అన్నారు.

మైనింగ్ కార్పొరేషన్ డైరెక్టర్ల బోర్డు సమావేశంలో సంస్థనిర్వహించబోవు కార్యక్రమం రూపొందించబడింది.

రాష్ట్ర పరిశ్రమలశాఖ కార్యదర్శి శ్రీ ఆర్. యస్. కృష్ణమూర్తి ఇద్దరు ప్రముఖ భూతత్వ శాస్త్రజ్ఞులు డా. యం. యస్. కృష్ణన్, డా. పి. మహాదేవన్, ప్రముఖ పారిశ్రామిక వేత్త శ్రీ టి. శాస్త్రి రావు, రాష్ట్ర వాణిజ్య పరిశ్రమల శాఖ డైరెక్టర్, గనులు భూతత్వ శాఖ డైరెక్టరు యీ కార్పొరేషన్‌లో సభ్యులుగా వున్నారు.

మెదకు జిల్లా ప్రథమ ఆర్య మహా సమ్మేళనము

పటాన్‌చెరువు, మార్చి 18

పటాన్‌చెరువులో ఏప్రిల్ 14, 15, 16 శుక్ర, శని, ఆదివారములందు ప్రథమాంధ్ర ఆర్యమహా సమ్మేళనము జరుగును. అదే సమయమున స్థానిక సమాజ వార్షికోత్సవం జరుగుతుంది.

స్వతంత్రము లభించిన పిమ్మట రెండు పదవర్ష ప్రణాళికలను పూర్తి చేసుకొనియు, శాంతి సౌఖ్యములను పొందజాలినిమి. నేడు దేశపు సర్వాంగీణ సమస్యలు వలన రాష్ట్రములో నెలకొనియున్న సమస్యలు పరిష్కరించుటకు ఆర్యులందరు ఒకచోట సమావేశమై కార్యక్రమమాలోచించే సమయ మానన్నమైనది. అందుకుగాను ఆర్య ప్రతినిధిసభ మధ్య దక్షిణ హైదరాబాదు వారి ఆధ్వర్యమున పైసమ్మేళనము గావించండి. యీ దిగువ చర్చనీయాంశ విషయములు ఆలోచించవలెను:-

కైస్తవులు సమస్త శక్తిని పేరికొని, విదేశముల నుండి పత్రికపటా 10, 15 కోట్ల ద్రవ్యసహాయము పొందుచూ దేశమును, అంతరాతీయముగ, అరాష్ట్రీయముగ తయారు చేయుటకు పదుము కట్టియున్నారు. ద్విజాతి సిద్ధాంత సూత్రముతో పాకిస్తానుగా విడిపోయిన సంఘ విరోధ శక్తులు పెచ్చుపెరిగి కారణము లేకుండ కయ్యాలకు కాలుదువ్వుచున్నారు. దినదిన మభివృద్ధి గాంచుచున్న, అవినీతి, లంచగొండి తనము, కులాభిమానము, కర్తవ్యహీనత, దుర్వ్యయము మితిమీరి సంఘము పాతాళలోకములో పడిపోవుటకు సిద్ధముగా నున్నది. వైదిక వాఙ్మయము, చరిత్ర, దర్శన శాస్త్రములు మరియు అతి ప్రాచీన పరంపరలను సమూలముగ నష్టమొనర్చవలెనని తెదుతలంపుతో దుష్టశక్తులు సత్యదూరములగు విషపరిత పాఠ్యాంశములను సృజించి భారతీయ ప్రజల భావి ప్రవాహమును మార్చుచున్నారు. రాజకీయ వాయకులు పదవిలోనున్నవారై సంఘద్రోహకరుల కనుకూల వాతావరణము ఏర్పడుటకు కారకులగుచున్నారు.

ఫలాలు వాసపారాలు

మెసర్స్ కల్వసూర్యనారాయణ మర్చంట్ అండ్ కమీషన్ ఏజంట్ ఉస్మాన్‌గంజ్-హైదరాబాదు

ఫోన్ నెం. 4412

హైదరాబాద్, మార్చి 18

(క్వింటల్ ధరలు)

బావకరాలు	55-00 58-00
గర్కలు	52-00 58-00
పాలకుర్లు	56-00 57-00
24 పండ్లు	64-00 66-00
బంగారుతీగెలు	66-00 69-00
గుజ్జలు	57 00 58-50
గొట్టెమియ్యం	50-00 51-00
కుమమియ్యం	56-00 59-50
దొడ్డుమియ్యం	52-00 54-00
పెండ్లి కొ.	55-0 59-00
పాండ్లు	66-00 70-50
కొత్త పాండ్లు	60-00 65-00
మాకులు	81-00 42-50
వరంగల్ పాం. పా.	70-50 75-00
బిన్ని గోధుమలు	56-00 60-00
కుమ్మలు	54-00 55-00
కందులు పెద్దవి	39-50 41-00
కందులు చిన్నవి	86 00 87-50
మినుములు	52-00 54-25
పెసలు	48 50 50-00
శెల్లం కొ.	38-00 40-00
పెసళ్ళు కొ.	53-00 54-75
శెనగ కొన్నలు	39-00 41-00
ఎ కొన్నలు	80-50 85-50
మిరపకాయలు	90-00 150-00
పసుపు	89-00 92-00
తల్లిగడ్డ కొ.	14-00 18-00
చింతపండు కొ.	50-00 65-00
వల్ల పులుసులు	81-00 82-00
తెల్లమువ్వులు	180-00 146-00
వడ్లు	41-00 48-00
పెద్ద కందిపప్పు	55-00 56-00
చిన్న కందిపప్పు	50-00 51-00
పెసరపప్పు	61-00 62-00
పెసరపప్పు	76-00 78-00
మినుపపప్పు	70-00 71-00
అముదాలు	63-00 65-50
అంగపిండి	44-00 45-00
ఇలాచీకాయ చి. 1	88-00 90-50
యెర్రమువ్వులు	116-00 120-00
యెర్ర కొబ్బర్లు	51-50 53-00
అల్లం	50-00 55-00
యెల్లిగడ్డ	35-00 45-00
పల్కుమాకు	290-00
ధనియాలు	87-00 95-00

వెండి, బంగారుధరలు

పమ్ చాలారావు గారి చంద్రయ్య సిద్ధంబర్ బజారు.

ఫోన్ నెం. 4290.

హైదరాబాద్, మార్చి 18

బంగారం	141 9
ఆర్నోర్ నీలులు	141-12
వరక్	92-00
వెండి 100తు.	242-8
చిల్లర	2-47

రాష్ట్ర శాసనసభా భవనం కొట్టువట్ల అరమైలు దూరంలో ఉన్నదేగనుక, ప్రదర్శనలు నిషేధిస్తూ హైదరాబాద్ పోలీసు కమిషనర్ 13 వ తేదీ ఉదయంనుండి 16 వ తేదీ అర్ధరాత్రి వరకు అమల్లో ఉండేట్లు నిషేధాజ్ఞలు జారీచేశారు.

నగర వార్తలు

డి. టి. ఆర్. మిల్లు కార్మికుల వివాదం

సికింద్రాబాదు డి. టి. ఆర్. మిల్లు నిర్మాణ సంస్థానికి యజమానులకు మధ్యవర్తిత్వ తగాదా పరిష్కారార్థం హైదరాబాదులోని పారిశ్రామిక శైథిల్య సంస్థానికి నివేదించబడిందని తెలుస్తున్నది.

నిర్మాణానికి ఇవ్వవలసిన గ్రాట్యూటీ, సెలవులు, రాత్రిపిష్టు భత్యము మొదలయిన వాటి విషయంలో శైథిల్య సంస్థాన్ని మధ్యవర్తిత్వం వహించి పరిష్కరించవలసిందని మిల్లు యజమానులు కోరారు.

ఘనాకు యుగోస్లావియా సహాయం

కెల్‌గ్రేడ్, మార్చి 18

యుగోస్లావియా ఘనా దేశాల మధ్య జరిగిన ఆర్థిక సాంకేతిక ఒప్పందాన్ని అమలుపరించి యుగోస్లావియా ఘనాకు ఎడుమిలియన్ డాలర్ల పరిమాణపు సౌకర్యాన్ని కలిగించవలసివున్నది.

8 రోజులు మాత్రమే

ఎస్. ఎ. టి. వారి

శ్రీ సీతారామ కళ్యాణమ్

(తెలుగు)

కొద్దిరోజులుమాత్రమే.

కమల్ సెలెక్టు

హైదరాబాద్. కొల్లారం.

ఆటలు: 5-45, 9-30 గం:

9 వ వారం!

విజయ-హన్మకొండ.

5 వ వారం:

అశోక్-నిజామాబాద్

—తప్పకుండా యీ విడుదల.

(Trupix)

5 వ సంయుక్త వారం

ఏ. ఎస్. వి. పిక్చర్స్:

విప్లవ వీరుడు

(తెలుగు)

తా: అంజలీదేవి, కెమిషీగణేశన్, కమలాంత్యుత్, వీరప్ప, ఎమ్. ఎస్. రాజు.

సాగర్-హైదరాబాద్

ఆటలు: 6-00, 9-30 గం:

పార్లమెంటు పునరుద్ధరణ సైన్యంపై కేంద్రాధిపత్యం

కాంగోలో శాంతిభద్రతల నెలకొల్పుటకు శ్రీ దయాళ్ సూచన

లండన్, మార్చి 13

కాంగోనందలి సమితిప్రధాన కార్యదర్శి ప్రత్యేక ప్రతినిధి శ్రీ రాజేశ్వరదయాళ్ లాస్ కాంగోకు తిరిగి వెళ్లుటకుపూర్వ పదంతులను ఖండించారు.

కాంగోలో శాంతిభద్రతలు నెలకొల్పుటకు కాంగో కేంద్ర పార్లమెంటును పునరుద్ధరించాలని, కాంగో రాజ్యాంగపు యితర భాగాలను అమలుజరుపాలని, కాంగో సైన్యమును కేంద్ర ఆధిపత్యములోకి తేవాలని శ్రీ దయాళ్ అభిప్రాయపడ్డారు.

కాంగోలో తన సేవలు వినియోగించి కాని అంతర్జాతీయ సమితితో తాను గాని, భారతదేశముగాని ఎట్టి ఒడంబడిక చేసుకోలేదని ఆయన తెలిపారు.

తాను సమితి ప్రధానకార్యదర్శితో కలసి కొన్ని విషయాలు చర్చించుటకు న్యూయార్కు వెళ్ళుచున్నానని న్యూయార్కులో వక్షంరోజుల పాటు వుంటి, తిరిగి లియోపాల్డువిల్లికు వెళ్ళనున్నట్లు శ్రీ దయాళ్ చెప్పారు.

న్యూయార్కుకు వెళ్ళుతూ యిచటికి విచ్చేసిన శ్రీ దయాళ్ శనివారం వాడు శ్రీ వెహ్రాతోను, నిన్న పైథీరియా ప్రధాని పర్ అబూబకర్ తఫోవా బలేవాతోను సంప్రదింపులు జరిపాను. వేరు ప్రాద్దుపోయి యితర కామన్వెల్తు ప్రధానులనుకూడ ఆయన కలువగలరని తెలియుచున్నది.

ఒక ప్రశ్నకు సమాధానమిస్తూ తాను వారిన్ సమావేశంలో కాంగో పునర్నిర్మాణమువైపే చేయబడిన తీర్మాన విషయమై తానేమీ చెప్పలేదన్నారు. సమావేశంలో యేయంశాలు చర్చింపబడినవో తనకింతవరకు అధికారరీత్యా తెలియలేదట.

అంతర్జాతీయ సమితి కాంగోను ఒకదేశంగా గుర్తించింది. కాంగో కేంద్ర ప్రభుత్వాన్ని అధికారి గుర్తించగలదని, సమితి ఫిబ్రవరి 21 న చేసిన తీర్మానమును అచట అమలుపరచాలని ప్రకటించింది. కనుక ఆ తీర్మాన ప్రకారమే సమితి కాంగో విధాన ముండగలదని అంతర్జాతీయ సమితి పాత్రను గూర్చి మాట్లాడుచు శ్రీ దయాళ్ చెప్పారు.

కాంగో యందలి మూల సమస్యపై తన అభిప్రాయాలను వెల్లడిస్తూ చిక్కుంతా విదేశీ కోళ్యంవల్లనే కలిగిందని ప్రత్యేకంగా సైనికులవల్ల కోళ్యం చేసుకొనుటవల్ల పరిస్థితులు మరి విషమించాయని, వీలైనంత త్వరగా అట్టి కోళ్యమునకు స్వస్తి చెప్పాలని శ్రీ దయాళ్ అన్నారు

గత ఫిబ్రవరి 21 న చేయబడిన సమితి తీర్మానము నమలుపరుచుటకు సైనికులనుపయోగించుట న్యాయమేనన్నారు. శ్రీ దయాళ్ ఈ విషయంలో భారతదేశం కాంగో నందలి సమితి సేనకై యుద్ధసైనికుల నంపుటకు చేసినసిద్ధాంతం కాంగోనందలి పరిస్థితులను చాలా వరకు అదుపులో పెట్టగలదు. కాంగో నుండి తమ సేనలను పునసంహరించుకుపోవాలను కున్న అఫ్రేషియా దేశాలు కూడ భారత దేశము నమసరించవచ్చు. ఇంతవరకు సైనిక శక్తి తగినంతగా సమితికి లేకుండేది ఇప్పుడు ఆ సమస్య తీరగలదు.

సమితి కాంగోలో విఫలమైనదనుట శ్రీ దయాళ్ ఖండించారు. సమితి అచట వుండుటవల్లనే ప్రచ్ఛన్న యుద్ధం అరికట్టబడింది. "ప్రస్తుతం సమితి కాంగోలో వుంది. దానిని సులభంగా లియటికి పెట్టలేరు. సమితిపట్టి కాంగో పరిస్థితుల నడుమలో వుంచి అన్ని సమస్యల పరిష్కారమునకు దోహదం చేయుటలేదు." అన్నారు శ్రీ దయాళ్.

శ్రీ కె. రామారావు మృతిపై దర్యాప్తు

జరుగుతున్నదని రాజ్యసభలో

రైల్వేమంత్రి ప్రకటన

న్యూఢిల్లీ, మార్చి 18

కోటంరాజు రామారావు రైలు నుండి పడిపోయిన పరిస్థితుల్లో పడి చనిపోయిందీ మగ్గురు ఈస్టర్నరైల్వే ఉన్నతాధికారులు మరియు రైల్వే పోలీసు విచారించుచున్నారని వారివిచారణలు పూర్తికాకపోవడం వలన యేమీ చెప్పలేమని రైల్వేలమంత్రి శ్రీ జగజీవన్ రామ్ రాజ్యసభలో తెలిపారు.

తూర్పు రైల్వేలో దినాపూర్ సెక్షన్ పై రైలుపెట్టెలో అలారమ్ గొలుసుల లేకుండా ఉంచే ఉత్తర్వు యథాప్రకారం అమలులో ఉండగలదన్నారు.

సతారాలో సైనిక పాఠశాల

బొంబాయి పారిశ్రామిక వేత్తచే

రు. 2 లక్షల విరాళం

బొంబాయి, మార్చి 18

మహారాష్ట్ర ముఖ్యమంత్రి వై. బి. చ్యవన్ సహ్యాద్రిలోని తనఇంట 48వ దినోత్సవాన్ని జరుపుకున్న సందర్భంగా సతారాలో సైనిక పాఠశాల స్థాపన నిమిత్తం ఒకపారిశ్రామిక వేత్త డి. ఎమ్. దహనుకర్ రు 20000 విరాళాన్ని అందిచ్చారు.

కురుక్షేత్ర విశ్వవిద్యాలయం

సంస్కృతానికి ఇస్తున్న ప్రోత్సాహం

కురుక్షేత్రం, మార్చి 18

కురుక్షేత్ర విశ్వ విద్యాలయంలో జరుగుతున్న సంస్కృతభాషాపరిశోధనాన్ని పూర్తి దేశంఆశక్తితోపరిశీలిస్తున్నదని కేంద్ర ఆహార వ్యవసాయ మంత్రి ఎస్. కె. పాటిల్ అన్నారు.

నిన్న ఇక్కడ నాలుగువందల ఎకరాల కురుక్షేత్ర విశ్వ విద్యాలయ ఆవరణలో అడ్మినిస్ట్రేటివ్ బ్లాక్‌కు శంకుస్థాపనచేస్తూ సంస్కృత భాషలో పరిశోధనల ఈ విశ్వ విద్యాలయం ప్రోత్సహిస్తుండటాన్ని ప్రశంసించారు.

సైన్సు సాంకేతిక శాస్త్రంలో అధునిక ప్రపంచం సాధించాలని చెప్పే అభివృద్ధి సంస్కృత భాషలోను కాన నగునని సంస్కృతంలోఉన్న ఆశాస్త్రాలకు సంబంధించిన గ్రంథాల ఇంగ్లీషులోనికి అనువదించాలని కోరారు శ్రీ పాటిల్.

అంగోలాలో అరెస్టులు

బాల్‌విల్లి, మార్చి 18

పోర్చుగీసు దళాలు అంగోలాలో ఈమధ్య జరిగినకల్లోలాలలో మొత్తం 500 మంది వీరిలో 200 మంది యూరోపియన్‌లు కలసు అరెసు చేయబడినారు.

వైశ్యమహాసభకు ఆదాయం ఏర్పాటు

(రెండవ పేజీ తరువాయి)

ప్రభుత్వమువారే "స్టేట్ ట్రేడింగ్ కార్పొరేషన్" పేరుతో వ్యాపారము చేయుచు, అన్ని వస్తువులకు సహకార సంఘములు ఏర్పాటు చేయవలెను అనే ఆశయమును బహిరంగ పరచినవారు. సహకార సంఘములు ప్రజలకొలికి మన వ్యాపారములు పన్నగిల్లును. అట్టి విషమస్థితినుండి తప్పించుకొనుటకు సరియైన మార్గములను అన్వేషించవలెను.

"వానవి" లేక "కన్యకాపరమేశ్వరి" మనకులదేవత. ఆ దేవతకు అనేకకోట్ల ఆలయములు నిర్మించి మన జాతివారు పూజించు చున్నారు. ఇతర మతస్థులకు ఏమాత్రం సంబంధం లేదు. కాని ఈర్ష్యావశులు మన దేవస్థానములోనికి ప్రవేశించుటకు ప్రయత్నములు చేయుచు, వారిని అడ్డగించినందులకు సివిలు, క్రిమినలు కేసులు ఏర్పడి వేలకొలది ధనము వెచ్చింపబడుచున్నది. మహాసభవారు దేవస్థానముల ధర్మకర్తలతో సంప్రదించి కన్యకాపరమేశ్వరి దేవస్థానములు మన జాతికి మాత్రము సంబంధించినవని స్థిరపరుచు కోవలెనా లేక అన్ని మతస్థులవారు ప్రవేశించుటకు అనుజ్ఞ ఇయ్యవలెనా అను విషయమును గురించి ఆలస్యము చేయక ఒక తీర్మానమునకు రావలసిన అగత్యము ఏర్పడినది

మన "వానవి" కాలమునాటి బాలనగరులు ఆనాడు చిరస్మరణీయమైన స్వచ్ఛందసేవ యొనరించినట్లు శ్రీ కన్యకాపురాణమునందు వ్రాయబడియున్నది. ఈనాటి యువకులు ఆనాటి బాలనగరుల ఆదర్శమును ముందుంచుకొని జాతి అభివృద్ధికి, దేశాన్నత్యమునకు పాటుపడవలసిన సమయము ఆసన్నమైనదని గుర్తించి వర్తింప వలయును. యువకుల ఉత్సాహమును వృద్ధిపరచి, వారిచే పనులు చేయించవలసిన కార్యత పెద్దవారిపైన, ధనవంతులపైన వున్నది. ఇరువురు కలసిమెలసి పాటుపడినచే జాతి అభివృద్ధికి రాగలదు.

ప్రభుత్వవారు బ్యాంకులు నన్నిటిని జాతీయముచేయ సంకల్పించియున్నారు. కొన్ని సంవత్సరములలోపల అనేక బ్యాంకులు పెద్దవానిలో చేర్పబడగలవు. దానివలన పెట్టుబడి దారులకును, వాటా దారులకును అనేక లాభములు కలుగును. దేశమునకు ఆర్థికస్థోమత హెచ్చుకాగలదు. ఆర్యవైశ్య ప్రముఖులచే నడుపబడుచున్న బ్యాంకులు కొన్ని గలవు. ఒకబ్యాంకు నిర్వహణలో ప్రముఖపాత్ర కొందరు సోదరులు వహించి యున్నారు. వాని నన్నిటిని ఒకటిగ కలిపి నడిపిన దక్షిణ భారతదేశమునందు ఒక అత్యుత్తమ బ్యాంకు స్థాపితము కాగలదు మన విద్యావంతుల నిరుద్యోగసమస్యకొంత వరకైనా పరిష్కారముకాగలదు. ఈ విషయమును మన వాయకులు గమనింతురుగాక.

ఏ సంస్థయైనను విజయవంతముగ సాగవలయునన్నా ధనమేకాక మానవశక్తి చాల అవసరము. స్వార్థరహితమైన సేవ యొనర్చు వ్యక్తులు కావలసియున్నది. ఆర్థికస్తోమత గలిగిన వ్యక్తులు, జీవనోపాధిబాధలు లేకపోవుటచే సంఘసేవకు పూనుకొనవలయును. సాంఘిక సేవకన్న గొప్పసేవ లేదు. ధనవంతులు కొంత విరామము కలుగజేసికొని సంఘసేవ యొనరింపవలెను. విశ్రాంతి తీసికొను రిటైర్డు ప్రభుత్వోద్యోగులు ఇట్టివనులకు తగినవారు వారికి పెన్షను వచ్చుటచే సంపాదనకు కాపత్రయపడవలసిన అవసరములేదు తమశక్తిని, అనుభవమును జాతి ఉద్ధరణకువినియోగించవచ్చును. ఆత్మ గౌరవమునకు లోపమని భావించరాదు. యువకులను మంచి మార్గమున నడిపించుటయే మన ముఖ్య కర్తవ్యమని వారు భావించి మార్గదర్శకులై తమ జీవితశేషమును జాతి అభివృద్ధికి, దేశాన్నత్యమునకు వినియోగించ వలెను.

మనము ద్విజులము. మనకు వేదాధికారమున్నది. షోడశ కర్మలను వేదోక్త రీతిగా క్రమమైన పద్ధతిలో జరుపుకొనుటకు తగిన ప్రోత్సాహము, ప్రచారము జరుగవలయును. మనలో కొందరు సనాతన ఆచారమనిచెప్పుచూ కర్మలయొక్క ప్రాముఖ్యత, అర్థము తెలియక, కర్మలను జరిపించు పురోహితులు చెప్పిన విధముగా నడుచుకొనుచున్నారు. కాని అది నిజమైన వేదోక్తపద్ధతిగాదు. ఇది వా స్వానుభవమువలన ఘంటాపథముగా చెప్పగలను. మనము వేదోక్తపద్ధతిని అవలంబించుటకు తీర్మానించుకొన్నను మన పురోహితులు మాహో పాయములచేత మన స్త్రీలను మోసగించి పాతపద్ధతినే అవలంబింప చేయుదురు. ఈ విషయములో మన స్త్రీలు సహకరించినగాని మనము క్రమమైన పద్ధతికి పోజాలము. వేదోక్తపద్ధతిని అవలంబించినవాడే మన జాతి సంస్కృతి పథమున ముందడుగు వేయగలడు.

తెలివి కేటలలోను, బుద్ధిగతులలోను మనము ఇతరులకంటె ఎంతమాత్రము తీసిపోము. కాని మనలో ఐకమత్యములేదు. రాజకీయములలో మనకు పలుకుబడిలేదు. అందువలన ఇతరులు, ఉద్యోగస్తులు మనలను హీనముగా చూచువారు. మన జాతి అభివృద్ధికి రావలెనన్న అన్ని రంగముల ఎన్నికలలోను పాల్గొని రాజకీయములలో పలుకుబడి సంపాదించుకోవలెను. తర్వాతో ఎన్నికలు రానున్నవి. ఎక్కువ స్థానములు సంపాదించుటకు ఇప్పటి నుండి నిరంతర కృషి సలుపవలెను.

ఫ్రాన్సులో ఉద్యోగుల సమ్మె బెదరింపు

ప్యారిస్, మార్చి 18

కనీసం 500 ఫ్రాంకులు అనగా రు. 480 వెలసరి జీతం కావాలని ఫ్రాన్సులో పదిలక్షల మంది సివిల్ ఉద్యోగులు రేపటినుండి సమ్మెచేయనున్నారు. వీరు సివిల్ సర్వీస్ వేతన విధానాన్నే పూర్తిగా సవరించాలని కోరుతున్నారు.

నీటి సరఫరా ఆపుదల

హైదరాబాద్, మార్చి 18

బంజారా హిల్సులోకొన్ని బంక్షన్ పనుల నిమిత్తం మార్చి 14 వ ఉ. 10 గంటలనుండి 16 న. ఉ. 6 గం. వరకు యీరోజున సరాహరించిన ప్రాంతములలో నీటి సరఫరా ఆపివేయబడును. ప్రజలు వారికి అవసరమయిన నీటిని ముందుగానే నిలువ చేసుకొనవలసినదిగా కోరబడుచున్నది.

1. బంజారాహిల్సు "ఎఫ్" వార్డు, 2. ఎర్రమంజిల్ "ఎఫ్" వార్డు, 3. ప్రేమ్‌నగరు "ఎఫ్" వార్డు. 4. సైదాబాదు, చింతలబస్తి "ఎఫ్" వార్డు, 5. అహమద్‌నగర్, 6. వంజారగుట్ట ఎఫ్ వార్డు. 7. వంజారగుట్ట జూనియర్ అధికారులకాలనీ "ఎఫ్" వార్డు 8. అమీర్‌పేట, 9. బీగంపేట "ఎఫ్" వార్డు, 10. ఎల్లారెడ్డి గూడా "ఎఫ్" "వార్డు" 11. బల్కంపేట "ఎఫ్" వార్డు, 12. సనత్‌నగరు "ఎఫ్" వార్డు. 13. సోమాజిగూడ "ఎఫ్" వార్డు.

నవ్యాంధ్ర కళాకేంద్రం

12-10-894/3, నీలాఫలమండి ప్రథమ వార్షికోత్సవం ఉగాది, శుక్రవారం 17-3-61 సాయంత్రం 7 గంటలకు గౌ॥ శ్రీ అల్లూరి సత్యనారాయణ రాజు పబ్లిక్ వర్క్సు మంత్రి అధ్యక్షతన జరుగుతుంది. ఉపన్యాసకులు శ్రీ దివాకర్ల వెంకటావధాని, శ్రీ త్రిపురనేని గోపీచంద్, శ్రీ వి. నారాయణరెడ్డి గారలు.

అసెంబ్లీ ప్రశ్నోత్తరాలు

(మొదటి పేజీ తరువాయి)

దార్లు సహకార సంస్థ దీనిని నిర్మించవలసిందని కోరినట్లు తెలియ చేయలేదని అయినప్పటికిని అది అసంపూర్తిగా వున్నందుకు పూర్తిగా వివరాలతో ప్రతిపాదనను పంపిన తరువాత ప్రభుత్వము దాని విషయములో తగు చర్యలు తీసుకోగలదని డిప్యూటీ రిజిస్ట్రార్‌కు వ్రాయటము జరిగిందని మంత్రి పల్లారి చంద్రమౌళి వివరించారు.

రాజమండ్రిలో ఉన్న ఖైదీలు

ఈ సంవత్సరము జనవరి 31 వాటికి రాజమండ్రి సెంట్రల్ జైలులో 1928 మంది ఖైదీలు వున్నారని వారిలో 278 మంది మద్య నిషేధ చట్ట ఉల్లంఘన క్రింద శిక్షలు పడ్డవారని రాష్ట్రఆర్థిక న్యాయశాఖలమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి శ్రీ రాజగోపాల నాయుడు ప్రశ్నకు జవాబు చెప్పారు.

మెదక్ జిల్లాలో కొత్తఆస్పత్రి గత సంవత్సరములో ప్రారంభించలేదని అక్కడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు వున్నాయని, ఇస్మాయిల్ ఖాన్ పేటలో ఆస్పత్రి తెరువవలసిందని స్థానికులు ఒక విజ్ఞప్తి పంపారని రాష్ట్ర ఆరోగ్య వైద్యశాఖలమంత్రి శ్రీ పి. వి. రాజు శ్రీ బసవ మాణయ్యకు తెలియ జేశారు.

తెలంగాణాలో యెర్కుడికి కొండజాతులవారి సహాయార్థము పైథానియల్ కార్పొరేషన్‌ను యింతవరకు విస్తృతము చేయలేదని రాష్ట్ర సాంఘిక సంక్షేమశాఖ మంత్రిణి శ్రీమతి మామూమూలేగం శ్రీ పి. వి. నరసింహారావు ప్రశ్నకు జవాబు చెప్పారు. ఈ కార్పొరేషన్‌ను తెలంగాణా ప్రాంతానికి విస్తృతంచేసే అంశాన్ని పరిశీలించేందుకు లేక స్వతంత్ర ప్రతిపత్తిలో అదేమాదిరిలో వేరొక దానిని యిక్కడ నెలకొల్పేందుకు వీలున్న దేమో చూడడానికి రెవిన్యూ బోర్డులోని రెండవ సభ్యుడు శ్రీ కె. ఎస్ అనంతరామన్‌ను ప్రత్యేక అధికారిగా నియమించటము జరిగిందని ఆమె తమజవాబులో పేర్కొన్నారు.

1959 డిశంబరులో వ్యవసాయశాఖ రైతుల కార్యాలయంవుంచిన భవనానికి చెందిన యజమాని కార్యాలయ రికార్డులను బయట పారేశాడన్నది నిజంకాదని వ్యవసాయశాఖ మంత్రి శ్రీ ఎస్. రామచంద్రారెడ్డి శ్రీ కె. వెంకటరెడ్డి ప్రశ్నకు జవాబు చెప్పారు.

పొగాకువ్యాపారం

వర్జీనియా పొగాకువ్యాపారానికి మార్కెటులోమాంద్యంయిప్పుడు యేర్పడలేదని, వ్యాపారం సంతృప్తికరంగానే సాగుతోందని, వానిరకపు పొగాకు తక్కువగేడు పొగాకు 10 మిలియన్ టన్నులు ప్రతిసారీ అమ్ముడు పోకుండా నిలచివుంటున్న దని, యిది మామూలుగా జరుగుతున్న దేనని వీటిని విదేశీ మార్కెట్లలో విడుదల చేయడానికి కేంద్ర ప్రభుత్వం కృషి చేస్తున్నదని ఆయన వెల్లడించారు.

నగర్ సెస్సుకు 1958-59 లో రూ. 68, 74, 462, లు, 1959-60లో రూ. 60, 09, 649 లు వసూలు చేయబడ్డాయని 1960-61 సంవత్సరముకు సంబంధించిన లెక్కలు యింకా తయారు కాలేదని శ్రీ వావిలాల గోపాల కృష్ణయ్య ప్రశ్నకు వ్యవసాయశాఖ మంత్రి శ్రీ ఎస్. రామచంద్రారెడ్డి వివరించారు. నెరుకు సెస్సుకు వసూలయ్యే మొత్తం కేంద్ర రిసెర్చ్ నిధులకు కలుపబడిందని దీని నిమిత్తం ప్రత్యేకించి సెస్సునిధి ఆవేరి తర్వాత యేర్పాటు చేయలేదని ఆయనచేసిన వివరణలో పేర్కొన్నారు.

సైప్రస్ రిపబ్లిక్‌కు కామన్వెల్తు సభ్యత్వం

లండన్ సమావేశ నిర్ణయం: 13 వ సభ్యదేశంగా వ్యవహరణ

లండన్, మార్చి 18

కామన్వెల్తు ప్రధానులు ఈ ఉదయం సమావేశమైనప్పుడు సైప్రస్ రిపబ్లిక్‌ను కామన్వెల్తులో చేర్చుకోడానికి నిర్ణయించారు.

ఈ నిర్ణయం సైప్రస్ రిపబ్లిక్ అధ్యక్షుడు ఆర్చి బిషప్ మకారియస్‌కు తంతిద్వారా తెలుపబడింది. వెంటనే బయలుదేరివచ్చి కామన్వెల్తు ప్రధానుల సమావేశంలో పాల్గొనవలసిందిగా కూడా ఆయనకు వర్తమానం పంపబడింది.

దక్షిణాఫ్రికా రిపబ్లిక్ సమస్య సాయంత్రం చర్చించడానికి ఉద్దేశించబడింది.

ఆర్చి బిషప్ మకారియస్ కామన్వెల్తు ప్రధానుల మిగతా సమావేశాల్లో పాల్గొడానికై రేపు సాయంత్రం లండన్ చేరతాడు. ఇప్పుడు సైప్రస్ కామన్వెల్తు 18వ సభ్యరాజ్యమైంది. 82 సంవత్సరాల బ్రిటిష్ పాలన అనంతరం గత ఆగస్టు 16న సైప్రస్ రిపబ్లిక్ అవతరించింది.

సహకార ప్రాతిపదికపై పాడి క్షేత్రాలు

విరివిగా ఏర్పరచాలని

శ్రీ ఎం. వి. కృష్ణప్ప సలహా

హైదరాబాద్, మార్చి 18

ప్రజలకు పాలు సరఫరా చేయుటకు వీలుగా పాల వర్తకులు గ్రామీణ ప్రాంతాలలో సహకార పద్ధతులపై పాడి క్షేత్రాలు, పాల ఉత్పత్తి కేంద్రాలు నెలకొల్పాలని కేంద్ర ఆహార మంత్రి శ్రీ ఎం. వి. కృష్ణప్ప సలహా యిచ్చారు.

హన్మకొండలో ఆంధ్ర ప్రదేశ్ యాదవ (పాల విక్రేతల) సంఘ సమావేశంలో కేంద్ర ఆహార మంత్రి శ్రీ కృష్ణప్ప చేసిన ప్రసంగంలో ఈ రాష్ట్రంలో పాడి క్షేత్రాలు, పాల ఉత్పత్తి కేంద్రాలు నెలకొల్పి వాటిని అభివృద్ధి చేయుటకు కేంద్ర ప్రభుత్వం 8 కోట్ల రూపాయలు కేటాయించిందన్నారు.

సంఘ అధ్యక్షులు శ్రీ పి. విశ్వయ్య సమావేశానికి అధ్యక్షత వహించారు.

గ్రామీణ సహకార పాడి క్షేత్రాలు పాల ఉత్పత్తి కేంద్రాలు స్వంత మార్కెట్‌లను యేర్పాటు చేసుకోవచ్చునని శ్రీ కృష్ణప్ప సూచిస్తూ బెంగుళూరులో అమలు పరచబడిన పాల ఉత్పత్తి పథకం పాడి క్షేత్రాల ద్వారా జరుగుతున్న కృషిని పేర్కొన్నారు. ఆ సంస్థలు 80 నుండి 40 శాతం వరకు ఆవులను కలిగి ఉన్నాయని అని మిశ్రమ జాతికి చెందినవని చెబుతూ ఆ పశువులు రోజుకు 40 నుండి 50 పౌన్లు వరకు పాలు యివ్వటం జరుగుచున్నదన్నారు

శ్రీ ఎస్ రామారెడ్డి ఎం. పి. చేసిన ప్రసంగంలో బెంగుళూరులో పాడి క్షేత్రాలు పాల ఉత్పత్తి పథకంలను గురించి వివరించారు. యాదవ కులస్థులంతా యేకమై తమ వృత్తి వ్యాపారాన్ని సహకార పద్ధతులలో అభివృద్ధి చేసుకొనుటకు కృషిచేయ వలసిందని హితవు చెప్పారు. రాష్ట్ర యాదవ సంఘ కార్యదర్శి శ్రీ మల్లేశంవందన సమర్పణ చేశారు

విద్యుచ్ఛక్తి శాఖ కార్మికుల వార్షిక సమావేశం

హైదరాబాదు, మార్చి 18

రైతుల దుస్థితిని తగ్గించుటకు గతంలో శ్రీ సి. రాజగోపాలాచారి మద్రాసులో ప్రవేశపెట్టిన పద్ధతులపైనే కార్మికులకు బోనస్సు విషయాన్ని అన్ని విధాల పరిశీలించాల్సిన అవసరముందని వేడితన విద్యుచ్ఛక్తి శాఖ కార్మికుల సంఘ 13వ వార్షిక సమావేశమును మింట్ కాంపౌండులో ప్రారంభిస్తూ పబ్లిక్ వర్క్సు మంత్రి శ్రీ అల్లూరి సత్యనారాయణ రాజు అన్నారు. సభకు శ్రీ బి. ఎస్. మహాదేవ్ సింగ్ అధ్యక్షతవహించారు.

శ్రీ మహాదేవసింగ్ తమఉపన్యాసములో కోరిన కోర్కెలతో కాలేశక్తి విస్తున్నానని, వాటిని పరిష్కరించుటకు, కార్మికులు తమ కష్టదశనుండి విముక్తి పొందుటకు ప్రభుత్వము యత్నిస్తుందని శ్రీ సత్యనారాయణ రాజు అన్నారు.

ఈ సమావేశంలో ఉపన్యసించిన కార్మికమంత్రి శ్రీ ఎస్. రాంచంద్రారెడ్డి కూడా కార్మికుల కోర్కెలను సానుభూతితో పరిశీలించుటకు హామీ యిచ్చారు.

హన్మంతరావు కమిటీవేసిన విషయాలందు చేయబడిన తగ్గింపును "క్రమంగా యథాతథం ఎదరించాలని, వేతనాలలోమున్న విశేషాలను తొలగించాలని, కరువుభృతిని జీవన ప్రమాణాన్నిబట్టి పెంచాలని, బోనసరువు భృతిని ప్రారంభ వేతనంలో కలుపాలని కార్మికులు కోరుచున్నట్లు శ్రీ బి. ఎస్. మహాదేవ్ సింగ్ తమ ఆధ్యక్షోపన్యాసంలో పేర్కొన్నారు.

మొదటి పేజీ తరువాయి

చున్నదో పరిశీలించుటకుకాని రైల్వే శాఖ నిర్వహణను పరిశీలించుటకు కాదని శ్రీ జగజీవన్ రామ్ తెలిపారు.

ఇంకొక ఉపమంత్రి శ్రీ పావవాజ్ ఖాన్ మాట్లాడుచు పార్లమెంటరీకమిషన్‌ను వేయాలను సూచనను నిరాకరించారు. ప్రపంచ బ్యాంకు ప్రతినిధి వర్గము రాక మామూలు ప్రచారమేనని, అది యిచ్చిన డబ్బు లాభదాయకముగానే వినియోగించబడిందని దానికి మనము ఒప్పించి మెప్పించవచ్చునని ఆయన అన్నారు,

రైళ్ళ వేగాన్ని పెంచాలని పలువురు సభ్యులు చర్చా సందర్భములో కోరారు. మద్రాసుకు వెళ్లు జనతా ఎక్స్‌ప్రెస్ 5 గంటలు తక్కువ కాలంలోను, ఢిల్లీకి వచ్చు జనతా ఎక్స్‌ప్రెస్ 4 గంటలు తక్కువకాలములోను ఏప్రిల్ 1 నుండి నడుపుటకునిర్ణయించబడినట్లు శ్రీ పావవాజ్ ప్రకటించారు.

రైల్వేదారుల మరామతులుపూర్తి చేయబడిన తర్వాత రైళ్ళ వేగము హెచ్చింపబడుతుందనికూడ ఆయన చెప్పారు.

నాగార్జున సాగర్ ప్రాజెక్టు (డాం)

టెండర్ నోటీసు

నం. 50/ TP 8/ 60-61 తేది 6-3-61

దిగువ మదాహరించిన వనులకు ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు, బిల్డింగ్స్ & రోడ్స్ డివిజన్, నాగార్జునసాగర్ డామ్, విజయపురి నార్తు, హిల్ కాలనీ, మిర్యాలగూడ కాలూకా, నల్గొండజిల్లా ఆంధ్రప్రదేశ్ అడ్రసు మీద 24-3-61 సాయంత్రం 4 గంటల వరకు ఆంధ్రప్రదేశ్ నాగార్జునసాగర్ ప్రాజెక్టు కేంద్ర లేక ఏ యితర రాష్ట్రముల 'ఎ' తరగతి కంట్రాక్టర్లనుండి సీల్డు టెండర్లు కోరబడుచున్నవి. అదే రోజు సా॥ 4-15 గం. టెండర్లు తెరువబడును.

టెండరు షెడ్యూళ్లు, యితర డాక్యుమెంట్లు పై వారి కార్యాలయము నుండి ప్రతిసెట్టుకు రు. 2-04 చెల్లించిన 18-3-61 నుండి 25-3-61 వరకు ఆఫీసు వేళలలో పొందవచ్చును.

నెం.	పని పేరు	కోరబడిన డిపాజిట్ పైకం	పూర్తిచేయ వలసిన గడువు	కంట్రాక్టు స్వరూపం
1.	పైలాన్ కాలనీవద్ద గల వర్క్‌షాప్ సమీపాన 65 'ఎ' తరగతి క్లాసులకు మానవరి తెట్రిన్ల నిర్మాణం.	రు. 948/-	8 నెలలు	అమ్మకం

17-3-61 శుక్రవారం గొప్ప విడుదల

లవకుశ గాథను రామాయణము నుండి గైకొని తీయబడిన మహత్తర కథావస్తువు.

ఉదయ స్టుడియోస్ పౌరాణిక చిత్రం

"సీత" (తెలుగు)

(లవకుశ గాథ)

దర్శకత్వం: ఎమ్. కుంచకో. సంగీతం: ఎమ్. రంగారావు.

సాగర్ హైదరాబాద్. అలంకార్ సికింద్రాబాద్. రామా వరంగల్.

విజయ విడుదల.

4 వ సంయుక్త వారం

(కృష్ణ చిత్ర) వారి

బావ మరదళ్లు

నిర్మాణం-దర్శకత్వం: పద్మనాభరావు.

కా॥ కృష్ణకుమారి, పి.ఎస్. ఆర్, మార్కండేయం, వాగభూషణం, మాలిని.

రాహత్ మహీదాబాద్ చిత్రా సికింద్రాబాద్ లక్ష్మి వరంగల్

నేడు 3 ఆటలు: 6-00, మరియు 9-30.

(Trupix) —సుందర్ పిక్చర్స్ విడుదల

మార్చి 17 వ తేదీ మధ్యాహ్నం 2-30 గంటలకు మ్యాటినీతో విడుదల



కమల్ హైదరాబాదు. & ప్యారడైజ్ సికింద్రాబాదు.

(Trupix) —నవయుగ విడుదల.

Edited ... Published by N. Narotham Reddy ... Publication Ltd Golkonda Printing Press Hyderabad (A. P.)